10 పేజీలు అణా:　　ప్రారంభం 1930　　R. No. M. 3152.

జమీన్ రైతు

"Zamin Ryot" Nellore.
(A National Kisan Weekly)

సంపాదకుడు:
నెల్లూరు వెంకట్రామానాయుడు.

సంపుటం 12 | శుక్రవారము : నెల్లూరు : 18—7—41 | సంచిక 39



సిరియా విరామము — బ్రిటను రష్యాల మైత్రి — జపాను మంత్రివర్గ రాగీనామాలు — రష్యా రంగంలో జర్మనుల విజృంభణము — రష్యనుల తీవ్ర ప్రతిఘటనము

ఉపోద్ఘాతము

రష్యా జర్మనీ యుద్ధం ప్రారంభమై యిప్పటికే మూడువారాలు గడచినవి. జర్మనుల గమ్యము లైన లెనిన్‌గ్రాడ్ గానీ, మాస్కో గానీ, కీవ్ గాని వారికి వశము గాలేదు. రష్యనుల తీవ్ర ప్రతిఘటనను జర్మనులే అంగీకరించుచున్నారు. జర్మనుల తుపానుయుద్ధము కొంతవరకు విఫలమైనదన వచ్చును. రష్యా - జర్మనీయుద్ధము అట్టే కొంత కాలం జరుగుతుందని అభిప్రాయం తేలుతూంది.

సిరియా యుద్ధవిరామము

బ్రిటిషు సామ్రాజ్య సైన్యాలు సిరియాలో అఖండవిజయాన్ని పొందినవి. ఫ్రాన్సు బ్రిటనుల మధ్య సామరస్యంగా ఒడంబడిక కుదిరింది. సిరియాకు ఈఒడంబడికద్వారా స్వతంత్రం లభించడంలో అతిశయోక్తి లేదు. ఇది జర్మనీకి పెద్ద దెబ్బ అని చాలమంది అనుకుంటూన్నారు. ఒడంబడిక షరతుల ప్రకారం యుద్ధంముగిసేవరకైనా సిరియా లెబనాన్ రాష్ట్రములు బ్రిటిషువారి ఆక్రమణ యందే ఉంటవి. దీనివలన అరేబియా గాస్త్రాలకు జర్మనీ భయముండదట. తూర్పు మధ్యధరాసముద్రములో బ్రిటిషు నౌకలకు ఏవిధమైన అపాయం వుండదట. ఇదిగాక బ్రిటిషుసామ్రాజ్య సైన్యాలు యథేచ్ఛగా ఉత్తరాఫ్రికాలో ఉపయోగించే అవకాశాలు లభించాయట. జర్మనులు రష్యాలో కాకసస్ ప్రాంత్యాన్ని ఆక్రమించుకొని, ఈరాకు, ఈరాన్, ఇండియా దేశాలమీదికి రాకపూర్వమే రష్యా సరిహద్దులలోనే జర్మనీని నిరోధింపవచ్చునట. దక్షిణాఫ్రికానుండి సూయజ్ ప్రాంతం మీదుగా యూరోప్‌కు సైన్యాన్ని పంపడానికి అవకాశం కలుగుతుంది. [illegible] రంగంలో జర్మనీ [illegible] ఉండదని బ్రిటిషువారు అంటారు.

కాలగర్భంలో ఏముందో ఎవరికి తెలుసు? హిట్లరుయొత్తులు గమనించేవారు [illegible] తెలంపవచ్చు. జర్మనీ తనసైన్యాన్ని కాస్పరస్ ప్రాంత్యంలో చేరుస్తున్నదంటే అర్థంలేకపోలేదు.

ఇటలీనియంత ముస్సోలినీ స్వయంగా గ్రీసుమీద దండెత్తి వాడు. ఏ ఒకటి రెండువారాలలోనో, గ్రీసురాజ్యం కోటబడుతుందని భావించాడు. కానీ, గ్రీకులు తమ అసమాన యుద్ధ నైపుణ్యాన్ని చూపిస్తూ ఆల్బేనియాను కూడా ఆక్రమించారు. యుద్ధం 8 మాసములు జరిగింది. యీ సందర్భంలో జర్మనీ నోరు మెదల్పలేదు. తన సైన్యాలను రుమేనియాలో కేంద్రీకరిస్తు వచ్చాడు. ముస్సోలినీ దాసోహం అనువరకు హిట్లరు చలించలేదు. ఇటలీ పరాజయం పొందేస్థితికి వచ్చిందాక ఆలసించిన లాభం లేదనుకున్నాడు. అక్షరాజ్యాలకీర్తి పడిపోతుందని తన ప్రచండ సైన్యాలను గ్రీసుమీదికి ఉరికించాడు. రెండు వారములలో జయభేరి మ్రోగించాడు. కాబట్టి యిదే పరిస్థితులు సిరియాలో ఏర్పడ్డవి. విచీ వ్యవహారాన్ని ఇంతవరకూ పరిశీలించాడు. బాస్పరసువద్ద జర్మనీసైన్యాలను పోగుచెయ్యడం, టర్కీకి భూకంపనిధికి ఇకమీద చందాలు చేయవద్దని సైగ సాయి ఉత్తరువు చెయ్యడం, చూస్తుంటే టర్కీ జర్మనీతో కలిసిపోతుందని, టర్కీ మీదుగా జర్మనీ సైన్యాలు సిరియాలో ప్రవేశించువాయని ఊహించవచ్చును. ఇది కేవలము ఊహాయే కాదనవచ్చు.

బ్రిటను రష్యాల మైత్రి

రష్యా జర్మనీల యుద్ధఫలితంగా రష్యా బ్రిటిషువారి మిత్రమండలిలో చేరింది. ఈఒడంబడికను ఉభయ దేశాలవారును సంపూర్ణంగా హర్షించారు. బ్రిటిషువారి అధినివేశ దేశాలుకూడ అంగీకరించారు. ప్రపంచ శాంతికోసం ప్రతిదేశమును ఈఒడంబడిక వాంఛనీయమని పొగడుచున్నవి. ఈఒడంబడిక ప్రకారం రష్యా బ్రిటనులు పరస్పరం వీలైనంత ఎక్కువగా సహాయం చేసుకోవలసి వున్నది, పరస్పరం సంప్రదించకుండా జర్మనీతో విడివిడిగా సంధిచేసుకోకూడదు, అంగీకరించారు. దీనికి అమెరికాకూడా అంగీకరించింది. రష్యా కలయిక ఫలితంగా, మిత్రమండలికి ఎక్కువబలం చేకూరుతుంది. యుద్ధం అనుకున్నంత త్వరలో ముగిసేసూచనలు కనబడవు. రష్యా మిత్రమండలిలో చేరినంతమాత్రమున కానే, పెట్టుబడి దేశాలకు నాయకత్వం వహించే బ్రిటను కమ్యూనిజాన్ని అభిమానిస్తున్నదని గాని, కమ్యూనిజము యొక్క వ్యాప్తికి అవకాశాన్ని కలుగజేస్తుందని గానీ, జర్మనీ-రష్యా యుద్ధ ప్రారంభంలో చర్చిలు ప్రధాని వచించిన పలుకులు వినినవారు అనుకోరు. రష్యా బ్రిటనులమధ్య రాజకీయ సిద్ధాంత విభేదాలు ఎప్పటివలెనే ఉంటవి. ఉమ్మడి శత్రువైన జర్మనీని అణచుటకు మాత్రమే యీసంధి అని ప్రకటించబడినది. ఇది కేవలం హిట్లరును ప్రతిఘటించుటకు మాత్రమే ఏర్పడ్డది. బ్రిటను కమ్యూనిజాన్ని అభిమానించదు అని తెలుసుకోవుటకు నిదర్శనం హిందూదేశంలోని సోషలిస్టులమీదను కమ్యూనిస్టులమీదను జరిపించే నిర్బంధవిధానం జరుగుతూనే ఉంది. సిద్ధాంతములందు ఐక్యతగల దేశాల ఒడంబడికలే, ఎగిరిపోతుండే యీదినాలలో, అసలే అతుకుల బొంత ఎంతకాలం నిలుస్తుందో చూడాలి.

రష్యా - జర్మనీల యుద్ధం

దీనినిగురించి నిజానిజాలు తేల్చి చెప్పుటకు సరియగు ప్రకటనలు దొరుకుటలేదు. రెండు వారముల లోపుగా, జర్మను సైన్యాలు తమ సరిహద్దులు దాటి 200 మైళ్లదూరం ముందుకు సాగివచ్చినట్లు ధృవపడుతూవుంది. దుర్భేద్యమగు స్టాలిన్ దుర్గశ్రేణినికూడా ముఖ్యమైన స్థలములలో ఛేదించుకొని ముందుకు నడచుచున్నట్లు జర్మనీవార్తలు. ఈ స్టాలిన్‌దుర్గశ్రేణి ఉత్తరం బాల్టిక్‌ప్రాంత్యం నుండి, దక్షిణం నల్లసముద్రంవరకూ 1300 మైళ్లవరకూ వ్యాపించిఉంది. ఈశ్రేణి 10 మొదలు కొన్నిచోట్ల 100 మైళ్లలోతు వరకును విస్తరించి ఉన్నదట. ఉత్తరమున పి కి పి స్ సరస్సునకు తూర్పున ఆక్రమించి జర్మన్ సైన్యములు లెనిన్‌గ్రాడ్ వైపునకు పోవుచున్నవి. లెనిన్‌గ్రాడ్ అపాయస్థితిలో నున్నదని తెలియుచున్నది. బాల్టిక్ సముద్రములోని రష్యన్ నౌకలన్నీ జర్మనుల మందుపాత్రలను తప్పించుకొని ఆర్కిటిక్ సముద్రమునకు చేరుకొన్నవట. మధ్యరంగములో మిన్స్కు ప్రాంతమునుండి దక్షిణముగా ప్రిపెట్ నదీప్రాంత్యములవరకూ సాగిపోయ్యే జర్మను సైన్యాలు ఉక్రేన్ ముఖ్యపట్నమైన కీవ్ నగరాన్ని సమీపించి అచటనుండు జలాశయాలను, రైల్వేమార్గాలను, సైనికశిబిరాలను, విమానాశ్రయాలను వశపరచుకొన్నవంటారు. కీవ్ నగరం తమ స్వాధీనమైనదని జర్మనులు ప్రకటించారు. ఇదిఇట్లుండగా ఆగ్నేయదిక్కునుండి సాగి వచ్చుచుండు రుమేనియన్, జర్మన్, హంగేరి సైన్యాలు నీస్టరునదిని దాటి ముందుకువచ్చుచున్నవట. యీ వార్తలే నిజమైతే, లెనిన్‌గ్రాడ్, శ్వేతరష్యా, ఉక్రేనియా ప్రాంత్యములు జర్మనుల వశమౌతవనవచ్చును. ఉక్రేనియా గోధుమపంటలకు ప్రసిద్ధి. రష్యాకు కావలసిన ఆహారపదార్థములలో 50% ఇచ్చట నుండి సరఫరా అవుచుండును. ప్రస్తుతం సైనులు పంటలమీదనున్నవి. 2 దినములలో పంట కోతకు వస్తవి. గనుక జర్మనీ కొంతకాలము ముగియు లోపలనే రష్యనులకు పంటలను కొల్లుటకు అవకాశము కలుగకముందే జర్మనీ ఉక్రేనియాను పూర్తిగా ఆక్రమించుకొనుటకు సకల ప్రయత్నములను చేయుచున్నది. ఇదిగాక కాకసస్ ప్రాంత్యములలో నూనెగనులను ఆక్రమించుకోవలెనంటే, యుక్రేనియామీదుగనే జర్మనుసైన్యాలు పోవలసిఉంటుంది. వీటినికూడా ధ్వంసం చేయకముందే ఆక్రమించుకుందురనేమో. జర్మనీ కాకసస్ ఉక్రేను ప్రాంత్యాలనాక్రమించుకుంటే రష్యా దీర్ఘకాలయుద్ధం సాగింపజాలదని జర్మనుల అభిప్రాయము గానీ, ఇది అంతసులభముగా వేలికక్కజాలదు. రష్యా ప్రాన్సువలె కాకుండా బ్రిటను అమెరికాల సంపూర్ణ సహాయంతో యుద్ధాన్ని తుదవరకూ సాగిస్తుంది.

జపాను - అమెరికాల వైఖరి

ఈదేశాల వైఖరి ఇంతవరకు ఇదమిద్ధముగా తేలుటలేదు. జపాను గోడమీద పిల్లివలె కాచుకొనియున్నది. అమెరికాసహాయం పంపుతున్నానంటుంది. తన నౌకలు, సైన్యము పసిఫిక్ ముఖ్యముగా దక్షిణదిశకు పంపుతానంటుందిగానీ ఇంతవరకు జర్మనీ, ఇటలీలతో చేసుకొనియుండు ఒడంబడిక అమలులోనే ఉంది. రష్యా, జపానుల మధ్య ఉండే ఒడంబడికకూడా అట్లే ఉంటుందని జపానుమంత్రి ప్రకటించాడు. ఈ పరస్పర విరుద్ధమైన ఒడంబడికలను ఏలాగ చలామణి చేస్తుందో చూడాలి.

జపాను — కృతిమించింది

ఇటీవల పసిఫిక్‌లో జరుగుచుండిన జపాను సైనిక, నౌకా ప్రదర్శనములను గురించి చేయబడిన ఊహాలకు నిదర్శనములు కనబడుచున్నవి. పసిఫిక్‌లో ఎంతటి ఆవాంతరమువేర్పడినను ఢీకొనుటకు సిద్ధముగనుంటిమని సింగపూరునుండి ప్రాచ్యప్రాంత్య సేనాధిపతి సర్ రాబర్టుబ్రూక్ పోఫాం గారు సవాలు చేయుచున్నారు. టోక్యోలో మంత్రాంగమువారుహిందూచీనాలోనిసాయిగాన్, కమ్రాన్ అఖాతము, ఇతర నౌకా విమానాశ్రయములను తమ వశము చేయవలెనని వీచీ గవర్నమెంటును కోరుచున్నారు. రానుండు తీవ్ర సంగ్రామ జ్వాలలను ఎదుర్కొనుటకు చేయుండు జపాను క్యాబినెట్టు బలీయము కానందున [illegible] నెట్టు రాజీనామా ఇచ్చినది. యుద్ధనేతలను

(కొరవ 10-వ పేజీ 4-వ కాలంలో)

పక్షవాతమునకు-

ఎంతకాలంనుంచి ఉన్నా సరే!
ఎంత తీవ్రంగా ఉండినా సరే!
కాళ్లుచేతులు క్షీణించిపోయినా సరే!
ఈమందు వాడిన అమోఘంగా పని చేయును. పక్షవాత రోగులు వెంటనే యీమందును ఉపయోగించి ఈవ్యాధినుండి విముక్తులుగండి.

వారం మందు 5—0—0

డాక్టరు బొమ్మా కేశవులు.
(పక్షవాత స్పెషలిస్టు) సంతపేట - నెల్లూరు

"విను - వినకపో"

—※—

గుడ్లూరు గోపాలకృష్ణయ్య

భోజన క్రమము

భోజనేచ్ఛగల ప్రతివారును కాళ్లు, చేతులు, నోరు శుభ్రముగా కడుగుకొని యేకాంత స్థలమున కూర్చొని, ముందు దేవతలు, అతిథులు, శిశువులు, ఆచార్యులు, తాను పెంచునట్టి పశు పక్ష్యాదులు మొదలగువానికి ఆహారంపెట్టి తృప్తి పరచి పిదప తాను తనకిష్టమైనదియు, పరిశుద్ధమైనదియు, చెంద్రుకలు మొదలగువాని చే దుష్టము గానిదియు, షడ్రసములతో కూడినదియు, ఎక్కువగా మధురరసము గలిగినదియు అగు ఆహారమును భుజించవలెను.

★

భోజనంచేయునపుడు అతితొందర, అతి ఆలస్యం లేకుండ, నవ్వకుండా మాట్లాడకుండా, యితర ధ్యానం లేకుండ భోజనంచేయవలెను.

★

వేడిగనున్న ఆహారము భుజించిన రుచిగ నుండుటయేగాక జఠరాగ్నిని వృద్ధి నొందించును. త్వరగా జీర్ణమగును. వాతమునకు 'అనులోమం' గలిగించును. శ్లేష్మమును నశింపజేయును. కావున నుఖోష్ణముగనుండు లఘువైన ఆహారమును భుజించవలెను.

★

స్నిగ్ధభోజనము అనగా చమురుతో కూడిన ఆహారమును (నెయ్యి వగైరాలతో చేరినది) భుజించినచో జఠరాగ్ని వృద్ధిబొందును. త్వరలో జీర్ణమగును. శరీరపుష్టిని కలిగించును. బలము వృద్ధియగును. శరీర కాంతి హెచ్చును.

★

నిద్రించునపుడు జీర్ణాశయము (Stomach) నిలువుగానుండక ప్రాలియుండుటచేతను, జీర్ణకోశమునందలి ఆహారములకు కదలిక కలుగకుండుట చేతను సూర్యునియొక్క వెలుతురు వేడిమియు లేకుండుటచేతను రాత్రిళ్ళు జీర్ణక్రమము యెక్కువగా జరుగదు. అందుచే రాత్రిపూట లఘు భోజనము చేయవలెను.

★

జీర్ణాశయములో గురు (కఠిన) పదార్థమున్నచో సుఖనిద్రగూడా కలుగదు. జీర్ణాశయమునకు విశ్రాంతి యేమియు లేకపోవును. అట్టి జీర్ణముకాని పదార్థం కడుపులో నిలిచి కుళ్లి అనేక వ్యాధుల కాస్పదమగును. అందుచేతగూడా రాత్రిపూట గురుభోజనము కూడదు.

★

నోటియందుగల లాలాజలముచే (వుమ్మి నీరు) పదార్థంకలిసి కొంతజీర్ణక్రమం నోటిలోనే జరుగవలెను గనుక మనము భుజించునపుడు బాగుగా నమలి ఒకముద్ద మ్రింగినపిమ్మటమరియొక ముద్దగా మ్రింగవలెను.

★

పశువులవలె ఎక్కువ ఆహారం మనకు అవసరంలేదు. తిను ఆహారపదార్థము యొక్క గుణం (Quality) ప్రధానమే గాని పరిమాణం (Quantity) అవసరంలేదు. మనముజీవించుటకు తినవలయునే గాని తినుటకుగాను జీవించరాదు అందుచే మనకుననుటకు వినుట ఎప్పుడు జనించునో అప్పుడే మనకు కావలసిన పదార్థం సరిపోయినదని గ్రహించవలెను.

★

మనము ముందు తినిన ఆహారము సరిగా జీర్ణము కాకపూర్వమే మరల ఆహారం తీసుకొనరాదు ఆటరేక్తే భుక్తికేలన్నముల్లా ... అజీర్ణాది వ్యాధులేర్పడును.

★

"సాయంప్రాతర్మనుష్యాణాం భోజనం విధినిర్మితమ్." వ్యాసవచనం. మరియు దేవతలు వకసారి, మనుష్యులు రెండుసార్లు, జంతువులు మూడుసార్లు తినానికి ఆహారము తీసుకోవలెననిరి. దీనినిబట్టికూడా మనుష్యులు రెండుసార్లు మాత్రమే భోజనం చేయవలెనని తేలినది.

★

మిక్కిలి తొందరగ భుజించినచో ఆహారము ఇతర మార్గములను పొందుట, శరీరమునన్నగిలుట, రోష్టమును సరిగ పొందకుండుట, పదార్థములయందలి దోషమును రుచియు సరిగ తెలియకుండుట, ఒకప్పుడు వమనంగూడా నగుట యేర్పడును. కావున మిక్కిలి తొందరగ భుజింపరాదు.

★

మిక్కిలి ఆలస్యముగ భుజించినచో తృప్తి కలుగదు. అధికముగా భుజించుట యేర్పడును. పదార్థములు చల్లబడి రుచిలేకపోవును. ఆహారము విషమపాకము నొందును కావున మిక్కిలి ఆలస్యముగ భుజించరాదు.

★

మాటలాడుచు, నవ్వుచు, వేరొకధ్యానంతో భుజించువానికి తృప్తికలుగదు. కావ నిశ్చింతంగా వుండి భోజనము చేయవలెను.

★

ఉదరంయొక్క రెండుభాగాలు అన్నముచేతను, వకభాగం మనము త్రాగుజలం చేతను తక్కిన నాల్గవభాగం వాతాదుల సంచారమునకు కాళీగాను వుంచవలెను. అందుకనియే ఇంక కొంతఆకలి వున్నదనగా చాలించవలెనని చెప్పిరి.

★

మనకెంత ఆహారము కావలసినది మన అనుభవము వలన తెలుసుకొని దానినొక్క పర్యాయమే వడ్డించుకొనుటయు, భోజనపదార్థముల సంఖ్య చాలా తక్కువగా వుంచుకొనుటయు, కొంత ఆహారము కావలసివుండగనే భోజనము చాలించుకొనుటయు ముఖ్యముగా గమనింపవలసిన మార్గములు.

★

జీర్ణాశయమును పూర్తిగా నింపకూడదుగాన భోంచేయునపుడు కుక్కుటాసనం వేసుకోవలెను.

ఇంగ్లండుపై విదేశీయుల దండయాత్రలు.

ఇంగ్లండు అనేక విదేశీయులవలన గెలువబడినది. మనకు తెలిసినంతవరకు ఎన్నిశతాబ్దములో యీ దేశము విదేశీయుల కాళ్లక్రిందపడి నలిగినది, వకొప్పుడులే యీద్వీపమును గెలిచినవారు. వేలకొలది సంవత్సరములు యీదేశము భారతవర్షము వలెనే పరిపాలనాదాస్యమున కట్టుబడియుండినది ఇంగ్లండొక "పశువులపాక" వలె నుండినదని హిస్టారియన్లు గవ్వారు. 1½ శతాబ్దము రోమనుల మిలటరీ రాజకీయ పాదధూళిక్రిందపడి నలిగిపోయినది. బ్రిటను ఆకాలములో సామ్రాజ్యతత్వ ప్రతిఫలమును బ్రిటనువారు చక్కగా చవిచూచిరి. రోమనులతర్వాత "బార్బేరియనులు" అనబడు ట్యూటనులు ఇంగ్లండును వశపరుచుకొనిరి. తర్వాతవచ్చినది డేనులరకము. ఇదికూడ విదేశపాలనమే. పదకొండు పన్నెండు శతాబ్దములో ఫ్రెంచివారు ఇంగ్లండును పాలించిరి. ప్లేగు మొదలు పిరసీను వరకుగల వశ్యము ఫ్రెంచి ఆంజవిన్ జమీందారులు ఆంగ్లభూమిని పాలించిరి.

ఆలీపూర్ జైలులోని సి. క్లాసువారి యిబ్బందులు

ఆలీపూర్ జైలులోని సి క్లాసు రాజకీయ ఖైదీలు నేటికి షుమారు 400 మంది గలరు. ఎ. బి. లు షుమారు 120 మంది కలరు. ఎ. బి! లు ఒకటేబ్లాకులో వుంటారు. సి. వారు ప్రత్యేకముగా నుంచబడెదరు. ఎ. బి. లకు ఆహారముల విషయములో మంచిఏర్పాటుగలవు. అందుచేతనే ఎ. బి. ల వారు తగ్గుట అరుదు. జైలుకారణంచే ఎవరూ తగ్గరనే చెప్పవచ్చు.

'సి' క్లాసువారి స్థితి

యిచ్చేబియ్యం ఉప్పుడుబియ్యం. ఆంధ్రరాష్ట్రంలో ఎక్కడ వుపయోగించరు. వీటతయారగుటకు ననుపహంఢాలు ఉపయోగింతురు. అందుచే సి. క్లాసువారు ఎక్కువమంది Dysentry లతో బాధపడుచుందురు. అన్నంలో రాళ్లు విశ్రీతం. మజ్జిగ చూస్తామంటే - ఎవరైన చెప్పిన మజ్జిగ అని తలచవలసినదే. ఇట్టి యిబ్బందులు తెలుపుకొనవలెనన్న సూపరెంట్ దొరగారిక్కైలు దినం చెప్పుకోవచ్చు. ఒక ఖైదులో యీ మజ్జిగను చెప్పగా "యిష్టమున్న త్రాగండి, లేకున్న త్రాగవద్దన్నారు" దొరగారు. ఎవరేమైన అడిగిన "Keep Quiet" అనే గదమాయిస్తారు. అది స్టైలు అని అనినను ఖైదీల యిబ్బందులవిని, వారికి సౌకర్యం చేయవలెనన్నే తలంపే వుండదు. చట్టం ఒకదారి ఆచరణ మరొకదారి.

బ్లాకులగూర్చి ఆలోచిస్తాం. ఒక్కొక్క బ్లాకులో యిప్పుడు 150, 200 మంది కలరు. ప్రతి బ్లాకులోను ఎలెక్ట్రిక్ దీపాలుండును. అవి రాత్రి 9½ వరకే. పిమ్మట వేలాండవు. రాత్రివేళ అందరు నిద్రించుచుందురు.

జైలుచుట్టు ప్రహరీగోడలేదు. చుట్టు తీగలేదు కొండగలదు. పొదలుగలవు. అందుచే విపరీతంగా పాములు వస్తున్నవి. 16 బ్లాకులోకి నాగుపాము వచ్చినది. ఒకరు గమనించి వార్డరును పిలిచి చంపించిరి. కట్లపాములు ప్రతిదినము వస్తున్నవి. జైలరుకు చూపిచెప్పిన, సూపరెంటుకు చెప్పినా ఎలక్ట్రిక్ దీపాలు రాత్రి 9½ కు పిమ్మట యియ్యబడవని చెప్పుతారు.

యీరాజకీయ ఖైదులకు పుస్తకాలుగానీ, కాగితములుగాని, పెన్సిళ్లుగాని, యిచ్చుటలేదు. 1930 లో యివన్ని యిచ్చుటయేగాక, ఆదివారమో, సోమవారమో సబ్బు, నూనె యిస్తా వచ్చారు. అవికూడలేవు యిప్పుడు.

మధ్యవచ్చిన కాంగ్రెస్‌మంత్రులు జైలుచట్టం మార్చుటగూర్చి తలచనైన తలచలేదు. ఎట్లయిననేమి! వారికి 'ఏ' క్లాసేగదాఅని తలచిరా అనితోస్తుంది.

'సి' క్లాసువారు ఆరోగ్యంచెడి, విపరీతంగా ఆస్పత్రిలోకి వస్తుంటారు. జ్వరం వచ్చినవారు రెండురోజులు ఆస్పత్రిలో వుంచబడి పిమ్మట బ్లాకులకు పంపబడుదురు. ఎంత బలహీనంగా వున్నా అక్కైలుముద్ద, (నీవతాపులుసు) త్రాగవలసినదే. పులుసులో అన్నిరకాల ఆకులు వుండును. గడ్డికూడా వస్తూవుంటుంది.

సి. లో ఎంతోమంది 20, 30 పౌండ్లు తగ్గినవారు గలరు. వారికి Extra Diet లేదు జైలు చట్టప్రకారం 8 పౌండ్లు తగ్గిన Extra ఇయ్యవలెను. ఇచ్చేవారేరి? అదే ఏ. క్లాసు, బి. క్లాసువారో తగ్గిరా తక్షణం 8 ఔన్సులకొక్కటి 1 పాయింటు పాలు ఇస్తారు. అసలు తగ్గరు. తగ్గిరా ఇన్ని సౌకర్యాలు. సి. క్లాసువారు మానవులని తలచేదెవరూ లెక్కప్రకారం మాలిశా 100 కి 30 కి పైగా 15 పౌండ్లకు పైగా తగ్గినవారు గలరు.

ఉదయంపూట అనుమతికిపోయి తన కున్న జబ్బునుగూర్చి డాక్టరుతో చెప్పబోతిమా డాక్టరుగారు వింటారో లేదోగాని ఏ. క్లాసువారితో మాట్లాడుతూవుండి ఏకోమందు రాసిస్తారు. సి. క్లాసువారిని అతిగా దబాయిస్తారు. నీచంగా చూస్తారు. ఇట్టివన్ని చిరునవ్వుచూస్తుండిన ఏ. క్లాసువారుగాని, మరెవ్వరుగాని. ఆక్షేపణకూడ చేయరు. ఆక్షేపిస్తే వచ్చేపాలు పోతుందేమో.

ఇక ఉత్తరప్రత్యుత్తరాలగూర్చి ఒకమాట. రాసిన ఉత్తరాలు సరిగా వస్తున్నవని తోచదు. జైలునుంచి రాసినవి చేరుసరికి 15 రోజులకు తక్కువ పట్టదు. సి. వారికి నెలకొక కార్డు యిస్తారు అది చాలదు. కార్డు బదులు కవరు యిచ్చుట కనీసధర్మం.

యీ ఆలీపూర్ జైలులో విపరీతంగా గాలివీస్తుంటుంది. ఎక్కువచలిగా వుంటుంది. ఏ. బి. లకు దుస్తులు ఆపాదమస్తకం వుండునుగాన చలిలేదు. సి. వారి దుస్తులు భుజాలు, మోకాళ్లు రావు. 2 వ కంబళి అడిగినా యిచ్చుటలేదు. యిచ్చుట మరిలేదు మిక్కిలి ముఖ్యవిషయం. యింకొన్ని కొన్ని వ్రాయుటకుగలవు. ఇట్టి ఇబ్బందులకు కాంగ్రెసు ప్రభుత్వం ఇవ్వలేదనే మనతో త్రోసిపుచ్చక తగు సౌకర్యాలు గలిగించిన ప్రజలమన్ననకు పాత్రులగుట ధర్మము.

ముత్తరాజు గోపాలరావు,

నెల్లూరు.

తైమూరు లేను గోరి.

మొగలు చక్రవర్తులలో ప్రసిద్ధిగాంచిన తైమూర్లేను (కుంటి తైమూరు) గోరిని రష్యా పురాతన శాస్త్రజ్ఞులు త్రవ్వించినట్లు లండను డెయిలీ టెలిగ్రాఫు మాస్కో విలేఖరి ఆ పత్రికకు తెలియజేసినాడు. ఈ గోరీ సామర్కండు మసీదులో ఉన్నది. దాన్ని ప్రపంచంలోకల్లా చక్కని నీలపు పెంకులతో కప్పివుంచారు. దానిమీద ఆకుపచ్చని పలకఒకటి చాలాపెద్ద కప్పబడిఉన్నది. దానిమీద అరబ్బీలో శాసనం వున్నది. ఆ పలకను తీసేటప్పటికి స్ఫటిక పేటికములో టామర్లేను మనుమడు ఉలాగుబేగు అస్థికలు వున్నట్లు కనబడ్డవి. ఉలాగుబేగు ఆసియాఖండంలో సుప్రసిద్ధుడైన జ్యోతిశ్శాస్త్రజ్ఞుడు. ఆయన అస్థిపంజరాన్ని పట్టుబట్టతో చుట్టి జాగ్రత్తగావుంచారు. తలమాత్రం లేదు. ఆయన కొడుకు తండ్రినితలను ఛేదించి హత్య చేసాడంటారు.

వైస్రాయిగారి కార్యవర్గము

క్రొత్త మెంబర్లు.

సర్. సుల్తాన్ అహమద్, సర్. హెచ్. పి. మోడీ, సర్ అక్బర్ హైదరి, యం. యస్. అనీ, రాఘవేంద్రరావుగారలు వైస్రాయిగారి కార్యనిర్వాహకవర్గములో క్రొత్త మెంబర్లుగా నియమింపబడునురని నిశ్చయమైనవార్తలు వినబడుచున్నవి. రామస్వామి మొదలియారుతో కలిసి 6 మంది ఇండియనుసభ్యులు కాగలరు. 2 ముసల్మానులు, 3 హిందువులు, 1 పార్సీ.

అంబేద్కరుగారిని బొంబాయి హైకోర్టు న్యాయాధిపతిగను సర్ మీర్జా ఇస్మేల్ గారు హైదరాబాదు నైజాముగారి కార్యవర్గములో సర్ అక్బర్ హైదరీకిబదులు నియమింపబడుదురని తెలియవచ్చుచున్నది.

జర్మనీ - రష్యాల పోరాటం

జపాను విజృంభణ ★ పసిఫిక్ రంగం ★

జపాను అక్షసము పక్షములలో నొక ప్రధానస్థానము నాక్రమించిన పక్షమై కలిగి యుండినను, వెరోపా మహాసంగ్రామము ఇంతకాలమునుండి, ఇంతతీవ్రముగ జరుగుచుండినను తన సామ్రాజ్య ప్రాబల్యమును పురస్కరించుకొనియే ఇంతవరకు జపాను గోడమీదపిల్లి విధానమును అవలంబించుచున్నది. మిత్రమండలివారికి అమెరికా ఎన్నివిధముగ మాటల సహాయమున బ్రహ్మాండమగు ఆర్భాటమై, ప్రగల్భములు పలుకుచున్నను జపాను సైతము, అందనుంటినవిరయును, అదనునకు అందుకొందునవియును పంచించుచునే యున్నది.

రష్యా - జర్మనీ సంగ్రామము తీవ్రముగుకొలది, జర్మనీకి రష్యావల్ల ఒత్తిడి ఎక్కువయగుకొలదీ, జపాను తన విధానము నిదమిద్ధముగ నిర్ణయించుకొనవలసిన తరుణము సమీపించుచున్నది. ఇక కాలహరణము చేయుటకు అదనుగాని, అవకాశముగాని లేదు.

జపాను తన విధానము నిర్ణయించుకొను కొరకు వారముకొలదులుగా అసాధారణ సమావేశములు జరుపుచున్నది. సేనానులు, నౌకాదళాధిపతులు, వైమానికులు సమావేశ మగుచున్నారు. తీవ్రమగుచర్యలు కడుజాగ్రత్తగ నిశితముగ చర్చింపబడుచున్నవి. వీరి చర్యలను ప్రపంచమంతయును కడు జాగ్రతతో పరిశీలించుచున్నది. ఎచటనో, యుద్ధాగ్ని జ్వాలలు రగుల్కొనునని సంశయింపబడుచున్నది. జపానునకు సులభముగ విజయము కలుగ జాలినప్రదేశములు దక్షిణపసిఫిక్కు రంగమని కొంద ఱూహించుచున్నారు. ఉత్తరదిశను, రష్యాకు తూర్పున అమెరికా రుష్యాకుసహాయపడుచుండుటకై లాడివాస్టాక్ రంగమున తలయెత్తి, సైబీరియా నాక్రమించు కొనగలదని మరి కొందరి తలంపు.

అట్లాంటిక్ రంగము కొన్నిమాసముల క్రిందముగ జర్మను - బ్రిటనుల యుద్ధనౌకలకు కేళీవిహార రంగమైన విధమున, పసిఫిక్ జపాను - అమెరికా ఆంగ్లనౌకలకు రణరంగము కాగలదనియును తగు కట్టుదిట్టములు మారుమూలలా తయారగుచున్న వనియును వార్తలు వచ్చుచునేయున్నవి. జర్మనీ తత్వమును బురస్కరించుకొని, జపాను సైతము ప్రజాప్రభుత్వములమీదికి కాలుదువ్వుచునే యున్నది. అవకాశము ఏర్పడినపుడెల్ల తనకు అయువుపట్లగు ప్రదేశములను ప్రవేశించి, స్వాధీనపరచుకొనుచున్నది. రానుండు పూర్ణసంగ్రామమునకు ముందు పునాదులను వేసుకొనుచున్నది. దక్షిణ చీనాతీరమంతయును కబళించినది. హైనాన్ ద్వీపము నాక్రమించుకొని అచట గొప్ప విమానాశ్రయమును నిర్మించిరి. నౌకాశ్రయమును బలీయము చేసిరి. ఇందూ, చీనాలోని విమానాశ్రయములను, రేవులను, వార్తా మార్గములను జపానువారు స్వాధీనపరచుకొనిరి. సింగపూరు హాంకాంగులకు మధ్యనుండు వార్తా మార్గముల కేంద్రమైన పారసెల్ ద్వీపములను ఆక్రమించిరి. బ్రిటిషు బోర్నియోకు 300 మైళ్లుకూడా లేని స్ప్రాట్లీద్వీప సమూహము వీరిచేత చిక్కినది. ఆ యిలాండు సందు వారి పలుకుబడి హెచ్చించుకొనినది.

★

జపానువారి సంకల్పము.

దచ్చీదీవులను ఆక్రమించుటయే జపానువారి సంకల్పము. అవసరమైన సమస్త పరికరములును, సామగ్రియును ఆద్వీపములందులభించును. గాని, వానిని ఆక్రమించుటకు జపానుకు సరియగు అవకాశము దొరకుటలేదు. క్వెత క్వెతేతర తత్వము మాత్రమే యూరప్రాంత్యములలో నిరవిగా ప్రచారము జరుగుచున్నది. నేడో, యుద్ధమునకు దిగి తనసంకల్పమును నెరవేర్చుకొనజూచుచున్నది.

★

యుద్ధమే సంప్రాప్తమైతే?

ఇంగ్లండునకును, అమెరికావారికినిగల సంబంధమెట్లగును? అమెరికావారికేదా తమ గొప్ప తీరమును 6 విమానాశ్రయములుగలవు. అలాస్కానుండి అల్యూషియన్సులో డచ్చి రేవుగలదు. సిటిక్ సమీపమున బ్రిమర్టను ఉన్నది. సాన్‌డియాగో, సాన్‌ఫ్రాన్సిస్కో, సాన్‌పీడ్రో, పెనామా కాలువ పసిఫిక్ ముఖద్వారమున పెనామాయందు అమెరికాకు గలవు.

ఇంతేగాక, సాన్‌ఫ్రాన్సిస్కోకు నైరుతి దిక్కున 200 మైళ్లలో డచ్చిరేవు దూరములోనే పెరల్ రేవు ఒకటిగలదు. అది హవాయీ ద్వీపములలో ఉన్నది. అది అమెరికను నౌకాశ్రయములలో పెద్దదనవచ్చును. పసిఫిక్‌లోని రక్షణ స్థానములలో నది ప్రధానమైనదని ప్రసిద్ధము. అమెరికా హవాయీలోని పాగో-పాగోనందు ప్రకృతి నిర్మితరేవుండిగాని దానిని నౌకాశ్రయము అనజాలము. హవాయీకును హవాయిద్వీపములకు మధ్యఆరేట చిన్న దీవిగడ్డలున్నవి. అవి అట్లాంటిక్ పోరాటములో కాలూనుకొనుటకు పనికివచ్చును.

హవాయి ఫిలిప్పయిను ద్వీపములకు మధ్య (4764 మైళ్లమధ్య) గ్వామ్, వేక్ అను రెండు ద్వీపములున్నవిగానీ, అవి జపానువారి మేరియానను మార్షల్సు, కారొలైన్సుకు మధ్య అగమ్యములైయున్నవి. ఈద్వీపములు ఒకానొకప్పుడు జర్మనులకు చెందియుండినవి. నేటికవి జాతిసమితి యాజమాన్యమున మాండేట్లుగా భావింపబడుచున్నవి. గాండ్వీపమునకు ఉత్తరమున సైపాన్ అను జపాను నౌకాశ్రయమున్నది. న్యూగినీ పశ్చిమమున పీలూద్వీపములలోకూడా జపానువారి కొక దుర్గశ్రేణి కలదు.

✻

దిట్టమయిన రక్షకశ్రేణులు

సైపానునకు ఉత్తరమున, బోనిన్ ద్వీపములలో జపానువారికి మంచి ఆశ్రయమున్నది. హికోడేటకును కామస్కాట్కాకును మధ్యనుండే కుర్లైలు, ద్వీపములలోని దుర్గశ్రేణుల కివి ముఖద్వారముగ నున్నది. అసలు జపాను ద్వీపములు శత్రుదుర్భేద్యములై, అనేక ప్రాముఖ్య ఆశ్రయములుకలిగి, అలరారుచున్నవి. వానిలో దక్షిణ చివరనుండునదియే ససేబో ఆశ్రయము. కొరియాను సరిహద్దుకు అనతిదూరమున లాడివాస్టాకును ప్రత్యామ్నాయముగా రాషిన్ కలదు. ఇదిగాక కొరియా మంచూకోలయందు మరిమూడు ఆశ్రయములు గలవు. నీటి మొనరికి ఎంతబలమో, జపానువారు తమ ద్వీపములందంత బలశాలురు.

చీనాతీరమునకు అనతిదూరమున, దక్షిణమున ఫార్మోసా ఆక్రమించేగాక, హాన్కాంగ్‌ద్వీపములలో మకోన్ అనునొక నౌకాశ్రయమున్నది ఇది దక్షిణ చీనాతీరములను సంరక్షింపగలదు.

ఇందువలన జపానుకున్నూ దానికి దక్షిణమునగల ప్రాంత్యములు చక్కగా సంరక్షింపబడియున్నవి ఈ సంరక్షక స్థానములతో సరిపోల్చిన ఫిలిప్పయిను ద్వీపములును వాని పరిసరములును, నిరుపయోగములుగ గన్పట్టును.

జావాలోని సౌరబాయా ఆశ్రయమును, బార్నియోలోని సామాక్, టారకాన్ ఆశ్రయములు బలీయములని డచ్చివారు తలంతురుగానీ, జపానువారి నౌకాదళముల ముందర డచ్చివారి బలము బహుస్వల్పము.

★

బలీయమైన నౌకాశ్రయము.

డచ్చివారి తూర్పు యిండీసుకు దక్షిణమున ఇంగ్లీషువారి డార్విన్ రేవు, థేస్పునారెవు దీవులను గలవు. ఆసియా ఆగ్నేయమునందు సింగపూరుమాత్రమే బలీయముగా నిర్మింపబడినది. డచ్చి ఈస్టుఇండీసునకిది సహజ సంరక్షణము. ఫిలిప్పైనులకు అమెరికను ఆశ్రయములకన్న సమీపముగనున్నది. కోట్లకొలది ధనమిందు వ్యయము చేయబడి అజేయముగ నిర్మింపబడినది. ఈ ప్రాంత్యముల సేనాధిపతి విమానదళాధిపతి.

★

జపాను విజృంభణము.

జపానువారు చీనా దక్షిణతీరములలోను, మలయా ద్వీపకల్పములలోను, డచ్చి దీవులలోను, ఫిలిప్పయినులలోను అమితముగనిండిపోయినారు. 3 సంవత్సరముల పూర్వము ఒక జపాను పురుషుకూడా యీప్రదేశములలో కనబడేది కాదు. నేడో, దుర్గశ్రేణులు, నౌకాశ్రయములు, విమానాశ్రయములు ప్రవేశించి,యుద్ధనౌకలకూ, విమానశ్రేణులకు దారిచేసుకొనిరి. అమెరికానుండి ఇంగ్లండునకును రష్యాకును సహాయము రాకుండుటకును, తవవిధానమును బలపరచుకొనుటకును, హిట్లరు జపానును ప్రోత్సహింపవచ్చును. గాని, జర్మనీరష్యాల పోరాటపుఫలితమును గమనించుచున్నది. రేపో మాపో, ఈసంశయమును నివారణ కాగలదు.

సహస్రనామయ్య మరణం:

నెల్లూరు వాస్తవ్యులు వి. వి. సహస్రనామయ్యగారు తునిలో కైల్వేస్టేషన్‌మాస్టరుగా ఉండి హఠాత్తుగా గుండె ఆగిపోవడంవల్ల 6 తేదిరాత్రి మరణించాడట. పాపం! మంచివాడు.

నెల్లూరు కో-ఆపరేటివ్ బ్యాంకులో అంతా సరిగా ఉన్నట్లును ప్యూనులుమాత్రం మేల్కొని ఉన్నా నిద్రపోతూన్నట్లుంటారని ఒక ఆయుత కంప్లైయింటు.



LISSEN : Dover

5 Valve Superhet

Housed in beautiful wooden cabinet

Price Rs. 250.

Consult:

Radio Mart

Radio & Electrical Engineers,

TRUNK ROAD :: NELLORE.

క్రొత్త సంవత్సరము వచ్చింది

అన్నిమార్కెట్లకు కావలసిన అన్ని రకముల పుస్తకములు మంచి స్టేషనరీ అందమైన నోటుపుస్తకములు నెల్లూరులో...

వి. వెంకటసుబ్బయ్యనాయుడు అండ్ సన్సు వారి తావుననే కొనుడు.

డాక్టర్ సి. ఎ. కె. చార్య

పల్లు స్పెషలిష్టు



బృందావనం, నెల్లూరు.

ఆంధ్రదేశమునందు వాడిన పరీక్షించి, సాధ్యాసాధ్యములు నిర్ణయించుటయందు అగ్రగణ్యులు, దీర్ఘవ్యాధి చికిత్సయందు నిపుణులు.

కన్సల్టేషన్ ఫీజు రు. 1-0-0

పట్నన్ ఇంటికి వచ్చుటకు 2-0-0

గురువారం సాయంత్రంనుంచి, ఆదివారం సాయంత్రం వరకు నెల్లూరులో నుందురు.



నమ్మకమైన

నగల దుకాణం

నమ్మకము, త్వరగా యిచ్చుట, క్రొత్తరకాలు.

★ వీటికి ప్రసిద్ధికెక్కిన అంగడి ఏది?

గుండాల వెంకట సుబ్బారెడ్డి & సన్స్

చిన్నబజారు :: నెల్లూరు.



ఒకసారి "వెల్‌కమ్" బీడీ త్రాగిచూచిన దాని మువాసన, శ్రేష్ఠత మీకు తెలియగలదు.

50 సంవత్సరములుగా ప్రఖ్యాతి చెందిన

మదనమంజరి మాత్రలు

ధాతుక్షీణత [illegible] ... ఇవ్వను. ఇవి రక్తమును, వీర్యమును, అధికపరచి [illegible] క్రొత్త ఉత్సాహంకలిగించును. వెల డజ్జి రు 1.

మదనమంజరి ఫార్మసీ, [illegible] ...

నెల్లూరు: [illegible] ఫార్మసీ, ...

కావలి: [illegible]

విలేఖరులకు సూచన

పత్రికకుగాను వార్తలు గాని, వ్యాసములు గానీ ప్రచురింపబడవు. ప్రచురించబడని వారి పేర్లు రహస్యముగ నుంచబడును. సాధ్యమైనంత వరకూ దీర్ఘ వ్యాసములు వ్రాయకుండ చూచుకొనవలెను. చిలుకు వ్రాతలు ప్రచురించుట కష్టసాధ్యము.

విలేఖరుల అభిప్రాయములకు సంపాదకులు బాధ్యులు కారు.

—సంపాదకుడు.

జమీన్ రైతు

18-7-1941

సంధులు – సమాధానాలు.

సామ్రాజ్యతృష్ణ, ఆర్థిక సంపాదనా తపన, ధనాకాంక్షలు అనువ్యామోహ పిశాచములకు లోబడిన వ్యక్తులను గానీ, రాజ్యములనుగానీ, పరమార్థమనీ, దైవచింతనమనీ, లోకహితమనీ, మానవ సంరక్షణమనీ, ఉదారసమోపేతములగు మహోన్నతి భావము లుదయించుట సహజము గాదు. ఆడినమాట తప్పజాలక రాజ్యమంతయును నొకవిప్రునికి ధారవోసిన హరిశ్చంద్రుడీ కాలమున పరిహసింపబడుచున్నాడు. తనను లోకము నిందించునని భయపడి నిండుచూలాలిని కానలకు బంపిన శ్రీరామచంద్రుడు లోకజ్ఞానములేనివాడని తూలనాడ బడుచున్నాడు. తాను ఔదార్యములో, చేజిక్కిన మహమ్మద్ గోరీని శరణన్న వదలిన పృథ్వీరాజు, భారత దేశమునను చిరాపకారముచేసినాడని మనమను కొనుచున్నాము. కాలతత్వము మారినది. పారమార్థిక చింతనము భౌతిక లాలసత్వమునకు తావొసగినది.

పతితుల నుద్ధరింప నవతరించిన ఏసుక్రీస్తును శిరసావహింతుమను శ్వేతలోకము క్రైస్తవుల సిద్ధాంతములకే ముప్పు తెచ్చిపెట్టినది. చేయునది శివపూజ దూరునది దొమ్మరిగుడిశలన్నట్లు, చెప్పుకొనునది మానవధర్మమనీ, దయాళుత్వమనీ, పతితోద్ధరణమనీ; కాలరాచునది పతితజాతులను, చేయునది నిరంతర రక్తధారా ప్రవాహముల మధ్యదారుణ యుద్ధము, అవలంబించునది హేయాతిహేయమగు కౌటిల్యవిధానమనబడు రాజనీతి నైపుణ్యము. ఇది సర్వసర్వంసహా చక్రమందును నెలకొల్పుటకే, ఈ ఘోరసంకుల సంగ్రామములు: ఈ మానవఘోష: ఈ ఆర్థికదాష్ట్యము: ఈ మానవజీవిత దుర్భర పరిణామము.

వ్యక్తైక ప్రభునిర్వహణరాజ్యము లరుగంటి ప్రజా స్వతంత్రప్రభుత్వములే నాడు అమలునకువచ్చెనో, ఏనాడు వ్యక్తి బాధ్యత సంఘబలము మీద ప్రతిఫలించినదో, అనాడే వ్యక్తులు గావించుచుండిన మహాపరాధముల బాధ్యత ప్రజాసమూహము మీద పడినది. తైమూర్ లేక్ జనసంహారము గావించెనను అపయశము వానికే దక్కినది. నెపోలియను ఫ్రాంసునందు విప్లవరంగమున వీరతాండవము గావించినాడనిన నది నెపోలియనునకు చెందలేదు. దాని పుణ్యపాపములకును, ధర్మాధర్మములకును ఫ్రెంచి ప్రజలే బాధ్యులు.

నేడు లోకమును బీభత్స పంకిలమున ముంచిన ప్రపంచ సంగ్రామమునకు బాధ్యులు వ్యక్తులుగాదు. వర్సేల్సు సంధిపత్రముమీద సంతకములు పెట్టిన బాధ్యత సంతకపుదారులది గాదు. వారిని ప్రోత్సహించిన అఖండప్రజాశక్తి యొక్క ప్రాతినిధ్య బలము. నేడు రాజ్యములను తారుమారు చేయుచుండు సంధులూ, సమాధానములూ, పాతకాలమునాటి ధర్మాధర్మ విచక్షణా విధానావశేషములేగానీ, అవి వ్రాయబడినపుడునూ, తరువాతనూ, తత్పూర్వమునను, ఏనాడైననూ సక్రమముగ నమలుజరుపబడగలవని తలచినవారే అరుదు.

సంధులూ, సమాధానాలూ సమయానుకూలావకాశములని హిట్లరు తన "మీన్ క్యాంఫ్" గ్రంధముననన్నడో ప్రకటించినాడు. తనదేశ పురోభివృద్ధికి అనుకూలములగు నవకాశములను వినియోగించుకొనుట కెన్నియేని ఆపదమొక్కులతో ముడుపులుకట్టుకొందునన్నాడు. అవసరముతీరిన మరుక్షణముననే కాలదన్నివేతునని స్పష్టముగా ప్రవచింపబడియున్నది. ఇక హిట్లరు ప్రమాణపత్రములకు విలువ నొసగడని మనము నాలుక పెరుక్కొన్న నేమిఫలము?

ఒకరి ననుకొనిన నేమిలాభము? అన్యాయముగ, అక్రమముగ అబిసీనియా మీద ఇటలీ దండెత్తినపుడు బ్రిటీషువారి నాయకత్వమున నడచిన జాతినమితి ఏల ఊరకుండెను? ధర్మమచట కనుపించకయా? రహస్యసంధుల ప్రతిబంధకములా? హిట్లరు అవకాశమును విడరాదని కబళించిన రష్యామైత్రినిత్రా మునసంతరించుచిక్కిచాహాలిఫాక్సు, చేంబర్లేనులు మ్యూనిక్‌లో రాజకీయ నాటక మాడించినది. నేడు అనుభవించు బోల్షివిక్ విధానమేకదా నాడు రష్యా అవలంబించినది? ఇటలీ, జర్మనీ, జపానులు ముగ్గురును నొకటిగనుక, తనకు గత్యంతరము లేదనికదా రుష్యా తన ఆజన్మశత్రువైన జపానుతో నాన్-అగ్రెషన్ ప్యాక్టు కావించుకున్నది. ఈ సంధియందు, స్వార్థముగాక, నీతి, నియమము, పారమార్థికము ఏమైన గలవా? ఈ ఆక్సిస్ పాక్టు బ్రహ్మవ్రాతయా? తనకు లాభము లభ్యపడిన ఇంగ్లండు-అమెరికా రష్యాలతో జపాను మైత్రి గావించుకొని, జర్మనీకి తిలోదకములను ఇచ్చుకొనరాదా! వేయేల? నేడు హుంకరించు చర్చిల్ ప్రధాని మాత్రము ఛేంబర్లేను మంత్రికన్న కొమ్ములుతిరిగినవాడా? రాజకీయ అవసరములు అరుదెంచిన తన పదవికి రాజీనామా నొసగడా, సులభమైన రాజీమరతలు జర్మనీ-ఇంగ్లండులమధ్య కుదురుట కవకాశములేర్పడిన నేటి సహవాస బృందమంతయును వెంటనే బాంబెతో కైలాసమునకు వత్తురా?

గొంతుమీదికి వచ్చినపుడు ఫ్రాన్సు తన పూర్వపు ప్రమాణములను భగ్నపరుప కూడదని నిలిచియుండెనా? జర్మనీతో కట్టుబడిన వీచీప్రభుత్వము పరిస్థితులను బట్టి జర్మనులకు ఇష్టపడని సిరియా ఆర్మిస్టిస్‌నందు సంతకములు బెట్టలేదా? రాజకీయ అవసరములు వచ్చినపుడు ముందుక్షణము వరకును మిత్రముగ నుండిన రష్యా మీద జర్మనీ విరుచుకొని పడలేదా! వేయేల? దేవుని నెత్తిమీద చేతులుబెట్టి భారతీయులకు సకల హక్కులను ప్రసాదింతునని విక్టోరియా మహారాణిగారు గావించిన పవిత్ర వాగ్దానములు యేమైనవో?

సివిలు విధానమునకును, మిలిటరీవిధానమునకునూ ఎంత తేడా కనుపించునో వ్యక్తి జీవితవిధానమునకునూ, రాష్ట్ర జీవితవిధానమునకునూ అంతకంటె యెక్కువ తేడాగలదు. మానవులను పాలించు సూత్రములు వేరు. రాజ్యములను పాలించు సూత్రములు వేరు. మానవులయెడ ప్రయోగింపబడు ధర్మసూత్రములు, న్యాయాన్యాయములు సమయాసమయములూ, సామ్రాజ్యముల యెడ వర్తింపబడజేయ లేదనుట పొరపాటు. పరబ్రహ్మమునకు భూతవర్తమాన భవిష్యత్తులు కనులకట్టిన చందమునసే, రాజనీతి చతురులకు సద్యోఫలితములుగాక, శతాబ్దికముల చరిత్ర కనులయెదుట పొడముచుండును. త్రికాలజ్ఞులై రాజ్యజీవితములను కాపాడ గడంగు అధికార చక్రధారుల నీతిమార్గములను స్థూలదృష్టితో విమర్శించుటయే పొరబాటగునేమో? —

నెల్లూరుజిల్లా కోఆపరేటివ్ బ్యాంకింగు యూనియన్ యొక్క దుస్థితి

నెల్లూరుజిల్లా కో-ఆపరేటివ్ యూనియన్ బ్యాంకుయొక్క పరిపాలన చాలా అధ్వాన్నముగా యున్నదని చెప్పకతప్పదు. ప్రస్తుతం 4 మాసములనుండి క్రెడిట్ సొసైటీలకు అప్పులు ఇవ్వుటలేదు. వాయిదాలు వేయుచున్నారు. బ్యాంకు చుట్టునూ కట్టలుపట్టుకొని వచ్చిపోవుటతప్ప మరేమియు కనపడలేదు. ఈదుస్థితికి కారణము బ్యాంకుయొక్క చిరకాల అనుభవము కలిగిన సెక్రెటరీగారగు శ్రీ॥ కృష్ణారావుగారు రాజీనామా ఇవ్వుటయే. బ్యాంకు పరిపాలనావర్గము బ్యాంకు పరిపాలనలో వుత్సాహముగా పనిచేయకపోయిననూ, సెక్రెటరీగా నుండిన శ్రీ॥ కృష్ణారావుగారు ముందుదృష్టికలిగి అన్ని పనులను అతివినయముగా నెరవేర్చుకొని పోవుచుండినారు. ప్రస్తుతము సెక్రెటరీగా పనిచేయుచున్న వరదాచారిగారు ముందుదృష్టిలేకనే చాలా ద్రవ్యము, ధాన్యము హామీలమీద అనగా 8 లక్షలు రూపాయలు ఖర్చుపెట్టి ప్రొవిన్షియల్ వారిచ్చు పరిమితి మించునట్లు చేసినందున మరలా క్రొత్తగా ప్రతిసొసైటీలనుండియూ క్రొత్తషేర్లు కట్టి ప్రొవిన్షియల్ కో-ఆపరేటివ్ యూనియన్ బ్యాంకునుండి అప్పును కోరవలసివచ్చినది. మార్చి నెలలో 1 లక్ష రూపాయలకు ప్రొవిన్షియల్ ఫండునకు అప్పుదరఖాస్తు పెట్టినామని బ్యాంకువారు చెప్పుచున్నారు. కాని ఇంకనూ శాంక్షన్ చేయించుకొనలేక పోవుట బ్యాంకు పరిపాలనా వర్గమువారి లోటని తెలుచున్నది. సొసైటీలనుండి బాకీలు వసూలుకాలేదని బ్యాంకువారు చెప్పుచున్నారు. బ్యాంకుయొక్క పరిపాలనా వర్గముకాని ఫిర్కాలలో నియమింపబడ్డ ఇన్‌స్పెక్టర్లుగాని తగుశ్రద్ధతీసుకొని వసూలుచేసిన అతిసులభముగా చాలావరకు వసూలుఅయి వుండెడిది. అట్లు వసూలు కాలేదని, బాగుగా పనిచేయు సొసైటీలకు అప్పులు ఇవ్వక, సొసైటీలను నిరుత్సాహపరచుట బ్యాంకు అధికారులయొక్క లాభము. పరిస్థితులు గమనించక, ముందుదృష్టిలేక బ్యాంకుకు పునాదులగు సొసైటీలకు అప్పులు యివ్వక, సొసైటీల మెంబర్లను నిరుత్సాహపరచి సందేహాస్పదము కలుగజేయుట చాలా శోచనీయము. ఇకనైనను బ్యాంకువారు తగుశ్రద్ధ తీసుకొని, బ్యాంకు పరిపాలన సక్రమముగా నెరవేర్చెదరని నమ్ముచున్నాము.

బత్తిన రామకృష్ణారెడ్డి,
ప్రెసిడెంటు,
క్రెడిట్ కోఆపరేటివ్ సొసైటీ, అల్లూరు.

శ్రీ రామయోగిగారి జన్మదినోత్సవం

శ్రీ యోగి రామయ్యగారి జన్మదినోత్సవము తే 31-7-41 ది నెల్లూరుకు 11 మైళ్ల దూరంలో (బుచ్చిరెడ్డిపాలెం సమీపమున) యోగిగారి జన్మస్థలమగు అన్నారెడ్డిపాలెమున శ్రీ రామాశ్రమమున జరుగును. యోగిగారు ప్రస్తుతం బెంగుళూరులో నున్నారు. త్వరలో వత్తురు. ఈమహోత్సవమున యెల్లరు పాల్గొన ప్రార్థన.

—భక్తులు.

పటిలు సవరణ.

(8 పేజీలో శ్రీకృష్ణా క్రాస్‌వర్డు సెంటరు పటిల్లో యీక్రింది సవరణ చేసికోవలెను.)

ఆధారము (అడ్డము)లో: 18. దీనిని సాధించుటలో కడు నేర్పువుండాలి.

—అని చేస్కొనవలెను.

అమెరికాలో బ్రిటిషువారి ఇండియా పరిపాలనము.

ప్ర॥ ఇంగ్లండుయొక్క ఆధిక్యము లేక అఖండ సామ్రాజ్యమునుంచి పోటయేమా?

ఉ॥ ముఖ్యాధిక్యము; ఏకే, అధిమాత్రమేకాదు.

ప్ర॥ టాస్మేనియాను కాల్పితేముగ తనక్రింది నుండుటను కారణము చెప్పగలవా?

ఉ॥ టాస్మేనియా కానుండా ఇండియా గానీ, ఆస్ట్రేలియా గానీ, కెనడా గానీ, సింగపూరు గానీ, దక్షిణాఫ్రికా గానీ, ఏదీ వదలుటకు ఇంగ్లండు ఒప్పదు.

ప్ర॥ సై ప్రదేశాలలో ఒక అంగుళమైనా వాసిల చేతిలో పడుటకు ఇంగ్లండు అంగీరించదం టారు?

ఉ॥ వాకీలేకాదు, మరి ఎవరిచేతులలో పడుట టకును ఇంగ్లండు ఇష్టపడదు.

ప్ర॥ సామ్రాజ్యములోనుండి ఇండియా విడిపడ పలెనంటే ఇంగ్లీషువారేల ఆదరిపడాలి?

ఉ॥ ఆదరిపడడమే? ఎన్ని వేల ప్రాణాలను ఈ ఇండియాకొరకు పోగొట్టుకున్నదో, పోగొట్టు కొనున్నదో తెలియువా?

ప్ర॥ ఇంగ్లండులోని ప్రతివ్యక్తియును నిరంతరము తలంచునది ఏది? సామ్రాజ్యము పోతుందని యా? వాకీలు బ్రిటనుమీద ఎత్తి పత్తురనియా?

ఉ॥ ఒక్కదానినిగూర్చేకాదు. రెంటినిగూర్చి.

ప్ర॥ సామ్రాజ్యాన్ని విభాగించినట్లయితే సామ్రాజ్యములో కొంతయిచ్చినా, వాకీలు ఇంగ్లండు మీద దండయాత్ర చాలింతురని చెప్పితే, దండయాత్రను మేము నిలిచి ఎదిరించెదము అంటారు. ఇంగ్లండు రక్షించేది ఒక ఇంగ్లండు నేకాదు, సామ్రాజ్యాన్ని అంతనూ.

ప్ర॥ ఇంగ్లండు, వాక్ స్వాతంత్ర్యమునకును, ఆత్మ స్వాతంత్ర్యమునకును పోరాడుచున్నదయా?

ఉ॥ అవును, అనేకాదు. ఇంకా చాలా వాటికిను. కూడా. ఆర్థిక స్వాతంత్ర్యము, వ్యాపార స్వాతంత్ర్యము, ప్రపంచములో రాజకీయ అగ్రస్థానమునకును ఇంగ్లండు పోరాడుచున్నది. స్వాతంత్ర్య పోరాటంలో అగ్రస్థానము లభించేదైతే అపుడు స్వాతంత్ర్యానికి సలాము పెడుతుంది.

ప్ర॥ నేను విఫలుడైతినా, విరోధానుండి క్రిస్తవ వాగరికత ప్రపంచములో మాయమౌతుంది అంటారుగదూ.

ఉ॥ బాల్చేరియనులు రోమనులను గెలిచినపుడు వారును అదేమాట అన్నారుగానీ, త్వరలో ఆ బాల్చేరియనులే క్రైస్తవులుగా. ఎందుకు మీకింత భయము!

ప్ర॥ ఇంగ్లాండుకు సామ్రాజ్యంలేకుంటే ఇక ఇంగ్లండే ఉండదంటారా?

ఉ॥ ఇంగ్లండును గురించి లోకం ఆనుకోనడం కాదండీ. ఇంగ్లండంటే సామ్రాజ్యమే.

ప్ర॥ సామ్రాజ్యం కాకిపూర్వం ఇంగ్లండు ఏలాగ ఉండింది?

ఉ॥ ఒకచిన్నదివిగడ్డ. ఇప్పుడు అదిగాదు. మొన్నటి వర్సిల్ ట్రాటకంచేశాడు. ఇంగ్లండులో ప్రతినలుగురిలో ముగ్గురు సామ్రాజ్యమువలన తీసిందమువచ్చారని.

ప్ర॥ ఇంగ్లండు ఇండియాకు యుద్ధావంతరం వలన రాజ్య ప్రతిపత్తి ఇస్తానంటే, కాను సహాయపడుతానన్నదికదూ! కాంగ్రెసు!

ఉ॥ గాంధీగారు తనవాగ్దానం భంగంచేశాడు. చర్చిలుగారు, బ్రిటిషుసామ్రాజ్య మకుటంలోని చక్కని మణిపూసయిన ఇండియా వదలుటకు మాకు ఇష్టము లేదన్నారు ఇండియాను అధినివేశ ప్రతిపత్తి ఇంకెకాలము లోపల నివ్వగలమని ఏకెలివిగలవాడు గానీ వాగ్దానం చెయ్యలేదన్నాడు బ్రిటిష్ హౌడ్డు ప్రభువు ఇక గాంధీ ఏమంటారు పాపము!

——

వాహినీవారి ——— ఉత్తమ సభ్యతాచిత్రం

“దేవత”

[నూ మద్రాసు ప్రతినిధి]

అందరూ చూడవలసిన చిత్రం. అంతర్జాతీయ చలన చిత్రప్రదర్శనంలోకూడ ఆర్హతసంపాదించుకోగల ఉజ్వల చిత్రం ‘దేవత’. ఇలాంటి ఉత్తమ చిత్రాన్ని సృష్టించిన వి. ఎస్. రెడ్డిగారికి కళారాధకుల తోహార్లు అర్పించకపోరు

——

హిందూదేశములో దరిద్రదేవత తాండవము

1930—31	1939—40
11,21,000 టన్నుల చక్కెర	10,74,000 టన్నులు
23,78,00,000 గాలనుల కిరసనం	22,20,00,000 గాలనులు
18,486 గ్రోసుల నిప్పుపెట్టెలు	21889 గ్రోసులు
601 కోట్ల గజముల గుడ్డ	818 కోట్ల గజములు
మూడవతరగతి రైల్వే ప్రయాణీకులు	
55,08,00,000	51,85,00,000
వ్రాయబడిన కార్డులు	
54,07,00,000	87,18,00,000

ఇండియా ప్రజానాన్ని మెంబరుగ నుండిన సర్ జేమ్స్ గ్రిగ్సుగారి అంచన ప్రకారము ఇండియాలో ప్రతిమనిషికి నికరాదాయము సంవత్సరమునకు 45 అనగా నెలకు రు 4-0-0 కూడ లేదు.



దేవత



డోంగ్రేగారి బాలామృతము

బలహీనమైన బిడ్డలకు పుష్టియున్ను, బలమున్ను ఆరోగ్యము నిచ్చును.

కాకర్ల కామాశ్యయ్యగారి
పక్షవాత నివారిణీ డిపో.

మా “భువనేశ్వరి గుళికలు” (రిజిష్టర్డు) పక్షవాతం, రుద్రవాతం, చమ్ము, తిమ్మిర్లు త్వరలో గ్యారంటీగా కుదుర్చును. కా॥ కామాశయ్యగారి ఫోటో (బ్లేడుమార్కుగల ప్రతి ఔషధము మాత్రమే వాడుడు. యింతకుముందిపది ప్రపంచములో శ్రేష్ఠము.

8 రోజులకు ఔషధముల కొట్టు రూ. 6-0-0

కాకర్ల వెంకటప్పయ్య,
సర్టిఫికేట్ డాక్టర్, పక్షవాత స్పెషలిస్టు,
188 కాకర్లవారివీధి, నెల్లూరు.

మూలవ్యాధి స్పెషలిస్టు

ఆపరేషన్ లేకుండానే “మూలవ్యాధి” (మొలలు), భగందరం (లూటీలు), 15 రోజులలో పూర్తిగా కుదుర్చబడును సర్టిఫికేటు.

“నేను యీ డాక్టరువల్ల మూలవ్యాధి చికిత్సచేయించుకొన్నాను. పూర్తిగా నివ్మూతి అయినది. ఆపరేషన్ కంటే యిదేసుళువుగావుంది”

రామానాయుడు,
ఎడిటర్, జమీన్‌రైతు.

చిరునామా: —ధనంజయనాయుడు
పెద్ద పోస్టాఫీసు ప్రక్క,
118 కిళగంవారివీధి, నెల్లూరు.

కేసరిగారి
సుప్రసిద్ధ ఔషధములు

— గర్భరక్షక —

గర్భస్రావము, అకాలప్రసవము, రక్తహీనము, శరీరమందు నీరుచేరుట, మూలబద్ధకము మొదలగు జబ్బులకు దివ్యౌషధము. నండుతలగు బిడ్డలు సుఖప్రసవము కోరు స్త్రీలు దీనిని సేవించుట అవసరము.

3 డ్రా॥ రు 2.

— ప్రమేహాంతకం —

స్త్రీలకు సర్వసాధారణమగు శ్వేతప్రదరమును నివర్తింపజేయుటలో దీనికిదియే సాటి.

50 మాత్రలు రు 2.

— శ్లేష్మఫలాదిపానకం —

గ్రహణి, అతిసారము, కడుపునొప్పితో కూడిన విరేచనములు వీటిని సమ్మోహముగ కుదుర్చును. 3 డ్రా॥ రు 1.

— వసంతమాలతీ —
తైలం

కండ్లు చల్లగనుండుటకు, మంచి నిదుర పట్టుటకు, యీ తైలమును వాడుట మంచిది బుద్ధిని హెచ్చించి చదువునందు ఆసక్తి కల్గించును. 6 డ్రా॥ రు 1.

కేసరికుటీరం - లిమిటెడ్
రాయవేలూరు - మద్రాసు

తెలుగుజిల్లాలకు ఏజంట్లు:
విశాఖ జనరల్ స్టోర్సు - మెయిన్‌రోడ్డు
బెజవాడ
వికింద్రాబాదు బ్రాంచి - 4083 స్టేషన్‌రోడ్డు.

ఆర్థిక నిర్మాణము

—✽—

పి. వెంకటరామారెడ్డిగారు,
మునల్ రెడ్డిపల్లె.

———

వ్యవసాయికమును ఎవరేమి నిర్వచించవీలుకాదు. ఉండి లేములతో పోల్చినచేగాని అట్టిది తెలియదని తలంపబడుచున్నది. కాని మనదేశమున భాగ్యవంతులకును పేదలకును సంబంధ బాంధవ్యము లేదు. ప్రామాణిక జీవితమును నిర్ణయించుటకవకాశము లేదు. మనదేశము సదా కఱవు కాటకాదుల కెంపకమున్నది. కోట్లకొలది ప్రజలు కూటికై కుములుచున్నారు. ఈదీనలోకము మనదేశమునకు కొలది శతాబ్దముల క్రిందనే వచ్చినది. అంతకుపూర్వమే యిట్టి దుస్థితి పట్టియుండిన మనదేశమున తర్కవాదము, కళలు, కవిత్వాలు మొదలగు వాటికి స్థానముండి యుండును. ఏల నన ఆకలి చిచ్చుతో నలమటించువారి కిట్టి తెలివితేటలు గల్గియుండుట దుర్లభమని మనమూహించవచ్చును. మనదేశమున జనాభావృద్ధి యెక్కువైనది వాస్తవమేకాని దానితో ఆర్థికదుస్థితి రాలేదు. అవిద్యా వారోగ్యములు ప్రజల పరిశ్రమాభివృద్ధిని గలుగజేయలేక నిరుద్యోగ సమస్యకు దారితీసి తిండి తిప్పలకు కొరతచేసినవి. అవిద్యవలన అనారోగ్యము దానివలన నీదలేకము గల్గుచుండును. మనదేశ ఆర్థికదుస్థితికి కారణములు:— హిందూమతస్థులపిచ్చి నమ్మకమని, విద్యలేమియని, జనాభావృద్ధియనియు చెప్పుచున్నారు. వాస్తవ దృష్టితో జూచిన యివి యెంతమాత్రము కారణములుగావు. (1) దానికంతె వ్యవసాయ ప్రోత్సాహము జూపకుండుట, పారిశ్రామికముగ వృద్ధిపొందకుండుటలే కారణములు. మనదేశములో వ్యవసాయము పై ఆధారపడి జీవించువారు 74% ఇంగ్లాండు దేశంలో 11.6% అమెరికాలో 26.3% జర్మనీలో 28.6% ఫ్రాన్సులో 40.7% పై లెక్కలను గమనించిన విదేశవాసుల జీవితాధారములకు మనకు తేడా తెలుగలదు. వారిదేశం పారిశ్రామిక ప్రదేశమని స్పష్టమగుచున్నది. బ్రిటీషు ప్రభుత్వమునకు మనదేశ ఆర్థిక దుస్థితికి చాలాసంబంధం కలదు. వారి సామ్రాజ్యతత్వమే మన ఆర్థిక దుస్థితికి దారితీసినది. గడచినరెండు శతాబ్దములనుండి మనదేశము వారిచేతిలో బడకుండినట్లయిన ఆనాటి మనదేశస్థితి యెట్లుండెడిదో? తమ దేశవ్యాపారాల ప్రోత్సహింప, మన గృహపరిశ్రమల మట్టుపెట్ట ముప్పతిప్పలు పెట్టిననాటి ప్రభుత్వచేష్టలను ఖండించని భారతీయుడుండునా? కాదనగల పాశ్చాత్యుడుండునా? మనదేశ ఆర్థిక, రాజకీయ, సాంఘిక సంస్కారముల బూడిదపాల్జేసి, బూర్జువాసిస్టాన్ని తెచ్చిపెట్టి భారత జాతీయతనే పరిభవించి బానిసలుగ పడియుండజేసినది యీ ఆర్థికదుస్థితి. ఇట్టి ఆర్థికదుస్థితిని రూపు మాపవాలంటే ముఖ్యముగా రైతుకూలీ లేకము గావాలి. బానిసత్వమునుండి విముక్తులుగావాలి. విద్యాప్రబోధాలు పాగించాలి. రాజకీయ చైతన్యమును కల్పించాలి. దోపిడీ విధానాన్ని అమాయకపు రైతులకు జూపాలి. పెట్టుబడిదారీ వ్యాపారదౌష్ట్యాన్ని, జమీందారుల శిస్తు కష్టీలు, పోలీసు దౌర్జన్యాలు, నిర్బంధనలు మొదలగువాటిని గుఱించి రైతుకూలీలకు నచ్చచెప్పాలి. కర్షక కార్మిక శక్తి మేలుకొంగజేయగనికే, మనకు పట్టిన యీ ఆర్థిక పిశాచము వదలుకోదు.

———

సత్యాగ్రహోద్యమంలో తమకు విశ్వాసంలేదని, యుద్ధసహాయం చేయుడ సిందేయమైన నహాకారం కాదని, డా॥ సత్యపాలుగారు తమ కాంగ్రెసు సభ్యత్వకు రాజీనామాయిచ్చారు.

హిట్లరు ఎత్తులు

—'అయ్య'

ఆకాశాన చంద్రుడిమాదిరి, తెలుగుదేశము రాజ్యాల మధ్య ప్రకాశించి, ఆ రష్యా రాజ్యాన్ని ధ్వంసిస్తునియుంని హిట్లరు కలిపించ ప్రయత్నిస్తున్నాడు. రాహువునుబలి కాలాన్ని, రాహువుగతిని విస్మరించకతప్పదు.

పరిశీలించితే, రష్యా కోరకరాని మేకై ఈ నోర్క నుండే, దొరికినంత కండ సంద్రతో పీక్కోటానికి ప్రయత్నిస్తున్నాడు హిట్లరు. అంతేకాని విశాల్యుయొక్క "ఆర్థికమాంద్యాన్ని" నెపోలియన్ యొక్క 'Ecomomy of Force" ను హిట్లరు గమనించి తప్పులు దిద్దుకోవలేదని తలంచడం పొరపాటు. హిట్లరునూ, అంతర్విప్లవం తప్పు యితరమా పరమ్యాయని చేయాలను. "కాంటరు దాడిగాని, గొరిల్లాయుద్ధం కాని" తాత్కాలికమైన పొలిటికల్ విఫలత్వాన్ని, సైనికతత్వంగా కాకపోయిన, ప్రదర్శింపవలసి యుంటుంది సోవియట్‌లో, సైనాలో మాదిరి. హిట్లరు 'క్లేపడి' తీవ్రప్రదేశాన కాకసును, యుద్ధాక్రమించడమును గాక్రమించుకోవన్న తరువాత మింగప్రయత్నిస్తాడు. ఆర్థికానికి కాదు ఈయుద్ధం జరిగేది, శత్రుబలాని హిట్లరు ప్రదర్శిస్తున్నాడు, బహుశా ఇంగ్లాండు సహాయము చేయనందున, లాభంమ సముద్రతీరాన, తన సైన్యాలను దించ ప్రయత్నించవచ్చు. కాని అనుకూల, బెలింగ్ కా దెబ్బకపోటును ప్రదర్శించ జాలరు. దొరికినంత రష్యాలో లభ్యించుకొని, తన పూర్వ కార్యక్రమాన్ని, క్రమేండను అధిక లెక్ గాదు తెలిపి నట్టే, నడుప ప్రయత్నిస్తాడు. బహుశా, యింగ్లాండు రష్యాతోకలసి ప్రయత్నిస్తే, హిట్లరు యొక్క (Mobility) ని నాశనం చేయగలిగితే, 'క్లేపడీలో' హిట్లరును బలపాపన చేయవచ్చు. "నెపోలియన్" గోరి, ఆ వల్లసముద్రమే అని, హిట్లరు స్మరించకుండా నిరిగ్మిస్తుంటాడా? ఇంతకు రష్యాను రక్షించగలిగేది 'స్వశక్తి' తప్ప, యితరమేమిలేదు.

ఇట్లాటి సమయంలో, కష్టసమయంలో కార్యక్రమాన్ని నిర్ణయించుకోటానికి, రాయి చెప్పినట్లు - రాయి పూర్తిగా ఎప్పుడో ఫట్టికోట్టిరా యింది లేకపోలేదాయాలే. కాంగ్రెసు కార్యక్రమాన్ని కట్టిపెట్టమనటం చాలా విచారించతగిన విషయం. గవర్నరు మీరు చేయగలిగే సహాయం మన్న. 'ఫాదర్ లేండును' రక్షించుకోలేకకై మీరక్కర్లేకరాలేదు. రాయిని రూపించారు. వక్కించాము. కాని, మీకు రాయి కొద్దిన గాలితాకుడు తగిలింటుంది. బహుశా మీరు ప్రయత్నిస్తే పూర్వ కార్యక్రమాన్నే అనుసరిస్తే ఇంతవరకులో మీ ఆశయాలు నెరవేర్చుకోవచ్చు. కాని, అటు కాంగ్రెసు జాతీయప్రభుత్వాన్ని స్థాపించనీయకుండా, సత్యాగ్రహాన్ని చాలించమనడం, కూనే గాడిద మేనే గాడిదను చెరచడం. కాంగ్రెసును ప్రోత్సాహపరచండి.




ముగింపు తేది 2-8-41 — శ్రీ కృష్ణా క్రాస్‌వర్డ్ పజిల్స్ నెం. 8 — ముగింపు తేది 2-8-41

ఈ పోటీలో మీరు 50 ఎంట్రీలు పంపిరేని బహుమతి పొందలేకపోయినను మేము ఉచితముగా మీకు American new gold బంగారముతో చేయబడిన ఆభరణములు బహుమతిగా ఇచ్చెదము. ఇవిగాక 4, 5 తప్పులుగలవారికన్ని బహుమానపట్టికలో చేర్చుకొనబడుదురు. ఇంతేయు మీరు 0-4-0 రుసుముతో గెలవడానికి గొప్ప అవకాశము.

ప్రతి రైట్ ఆన్సరుకున్న రూ 200/- గ్యారంటీగా ఇవ్వబడును.

(ఆధారములు అడ్డము)

1. కాంగ్రెసుయొక్క స్వరాజ్య మంత్రము. 5. దొంగలలో ఆరితేరినవాడు. 7. దేవాలయములలో ఇదిఉంటుంది. 8. కుల్లిన పండులోని పురుగు ఇలాగుంటుంది. 9. శ్రీవ్వినచో నీరు వస్తుంది. 10. సహజంగా మనము దీనికి లొంగవలసివస్తుంది. 12. ఇది సరిగా లేనిబ్రతే పాలివ్వదు. 13. మట్టితో చేయబడినది. 15. యుద్ధమునకు కావలసినది. 17. భక్తులు భగవంతుని ఎడల ఎల్లప్పుడు ఇది కలిగిఉంటారు. 21. భాస్కరుడు 22. లేనివారుసైతము దీన్ని పొందడానికి ప్రయత్నించుట సహజమే! 23. ఈ యుద్ధము ఇంకా సాగితే అందరికీ ఇది ఏర్పడుతుంది.



(ఆధారములు నిలువు)

1. కొందరు స్త్రీలయొక్క - గల తలకెట్రుకలవలన అందంగా ఉంటారు. 2. పాదిక. 3. స్త్రీలయొక్క ఇది పురుషులను వారివలలో పడవేస్తుంది. 4. వెదురు బద్దలతో చేయబడినది. 5. ఏనుగ. 6. సన్యాసులు వాడుకొను పాగవస్తువు. 11. శత్రువుయొక్క బలము చూచి - దగుట శూరుని లక్షణము కాదు. 14. దీనిశక్తికి లొంగని వారు పులు కొందరైన ఉండురనుట సందేహమే! 16. ఇదిలేనివాడు ప్రజలను ఆకర్షించును. 18. చిత్రవిచిత్రమును. 19. ఆరోయింటికి వెలుగొకసారి యివ్వవలసినది. 20 రష్యాలోని ప్రతి స్త్రీ ఇది కలిగియుంటుంది. 21. బట్టలు కుట్టుకొను సాధనము.

ఈ పజిల్ లోని ఖాళీగళ్లలో అక్షరాలువ్రాసి పూర్తిచేయాలి. రెండుకూపన్లు 0-8-0 కు తక్కువ పంపరాదు. 1కు 5 ఎంట్రీల చొ॥ ఎన్నిఅయిన పంపవచ్చును. ఈపజిల్ యొక్క కీ సొల్యూషన్ "ఆంధ్రప్రభ" దినపత్రికయొక్క సంపాదకునియొద్ద సీలు వేసి ఉంచబడినది. ఈ పజిల్‌లో వాడుకకుదములున్న ఉపయోగించవచ్చును. అవసరమున్నచో శబ్దార్థచంద్రిక నిఘంటువు చూడవచ్చును. కూపన్లు కావలసిన కార్డు వ్రాస్తే 10 కూపన్లు ఉచితంగా పంపుతాము. అంతకుపైగా కావలిస్తే 0-1-0 టిక్కెట్టు 20 చొ॥ పంపెదము. రుసుమును M. O. ద్వారాగాని, లేక క్రాస్ చేయని పోస్టల్ ఆర్డరు ద్వారాగాని పంపవచ్చును. ఫలితాలున్న, క్రొత్త పజిల్ నెం 9 న్ను 15-8-41 జమీన్ రైతులో ప్రకటించబడును. లేక 0-1-3 తపాలీళ్ళ పంపాలి. ముగింపుతేదివారున్న మీ గ్రామములో M. O. చేయవచ్చును. మేము కీ సొల్యూషన్ బహుమానపట్టికను ... ఈ పజిలున్న తెలియపరుచు వారితో ఏ పోటీదారుగాని "ఆంధ్రప్రభ" కార్యాలయమునకు రావచ్చును. ... ఈపోటీకి సంబంధించిన అన్ని విషయాలకు మేనేజరుగారి తీర్పే న్యాయమైనదన్ను, కట్టుబడ్డముగాను నుండును. కూపన్లు తెల్ల కాగితమును ... ఇతర వివరాలకు, మేనేజరు, శ్రీ కృష్ణా క్రాస్‌వర్డ్ పజిల్స్, పెరంబూరు బారక్సు, మదరాసు (Madras) అని వ్రాయాలి.

కీ సొల్యూషన్ నెం 7. (అడ్డము) 1. కేదిరో. 2. అవక్తలు 4. కారి. 5. ... 8. మర. 9. ఆక్క. 10. ఉపచారము. 11. లెంప. 12. రాయలు. 15. ... 16. యాత్రము. 17. కథలు. 18. ధర్మము. 19. పాలను.
(నిలువు) 1. గేవతి. 2. ... 3. అలు. 6. సత. 7. విచారము. 8. మనుగ. 9. ఆహ్వానము 10. ఉపవాసము. 13. బూటకము. 14. గాజులు. 15. ... [Certified by N. Narayana Moorthy of "Andhra Prabha"]

గమనింపు:— ఈనెల 25 వ తేదిలోగా మా ఆఫీసుకు చేరునట్లుగా కూపన్లు పంపువారికి ఉచితంగా రూ 50 పంచిపెట్టబడును. ఇన్నివిధములైన బహుమతులు ఈపజిలుకుమాత్రమే ప్రత్యేకింపబడినవి. కావున వెంటనే ఈక్రింది అడ్రసుకు వ్రాయుము.

Manager, Sri Krishna Cross word Puzzles, Perambure Barracks, P. O. MADRAS.



(విమర్శకుడు)

జిల్లాబోర్డు మీటింగు

ఈ 22 తేది మంగళవారంనాడు బోర్డు మీటింగు జరుగుతుంది. దానిలో ఈక్రింది ముఖ్య విషయాలు ఆలోచనకు రాగలవని అజండా ద్వారా తెలుస్తుంది.

(1) పెరుమాళ్ల నాయుడు, వెంకటకృష్ణ ప్రసాద్‌చౌదరి, బెజవాడ వెంకటకృష్ణారెడ్డి, పుచ్చలపల్లి వెంకట్రామిరెడ్డిగార్లు సభ్యత్వమును కోల్పోవుటను గురించి.

(2) ట్రంకురోడ్డు నాయుడుపేట సరిహద్దువద్దను, గూడూరు సరిహద్దువద్దను, కావలి సరిహద్దు వద్దను కారురోడ్డు వేయుటకు ప్రభుత్వం ముప్పాతిక, బోర్డు పాతిక ఖర్చులుభరించ వేపియం. అంటే ప్రభుత్వము రు 17250 లు బోర్డు రైల్వే సెస్సు నుండి రు 5750 లు భరించాలె.

(3) రైల్వే సెస్సునుండి 60 వేలు జిల్లాలోని డొంకలు బాగుచేయుటకు బోర్డు తీర్మానించగా ప్రభుత్వం ఒప్పక పాఠశాలలకే ఆడబ్బు వినియోగపెట్టమన్న ఉత్తర్వు.

(4) గూడూరు దుగరాజపట్నం రోడ్డు 18' 1.4 ఫర్లాంగులలో స్వర్ణముఖిలో బండలు పరవడానికి బోర్డువారు శాంక్షన్‌చేసిన 30 వేలను మరొకపనికి పెట్టుకుంటారా అని అడిగిన చీఫ్ ఇంజనీరు లెటరు.

(5) కందుకూరు తహశిల్‌దారు పంపిన 25 వేల రూపాయల కరువుపనుల జాబితా.

(6) వాకాడు హరిజనహాస్టలుకు రు 60 లు బాడుగ ఇవ్వమని కోరిన లెటరు, రు 40 లు యిస్తామని ప్రెసిడెంటునోటు. ఈ మున్నగు విషయాలు చర్చకు రాగలవు.

వీటిలో డొంకలు బాగుచేయడానికని శాంక్షన్ చేసిన 60 వేలు పాఠశాలలు బాగుచేయడానికి ఖర్చుపెట్టుకోమని ప్రభుత్వం అనడం బాగులేదు. జిల్లాలో అన్నిప్రాంతాలకు రోడ్లు స్వరాజ్యం వచ్చినాగూడా ఇంతత్వరగా వేయలేము. అలాంటప్పుడు ఒక గ్రామానికి మరొక గ్రామానికి మధ్యనుండే డొంకలైనా బాగుచేయించలేకపోతే ఎందుకీ జిల్లాబోర్డులుండేది? రైల్వే సెస్సునుండి ఎంతోడబ్బు దినదినము, చిల్లర ఖర్చులక్రింద, వ్యక్తులకోర్కెక్రింద ఖర్చు అయిపోతున్నది. ఈ 60 వేలయినా జిల్లాఅంతటికి కొన్ని కాస్త కళ్లజీళ్లు తుడవడానికైనా ప్రభుత్వపుకలం అడ్డుపడాలనా ఖర్మంగాలి? కావున బోర్డువారు అడ్డుదగిలి తిరుగా ప్రభుత్వాన్ని కోరాలె కారణాలుచెప్పి.

గూడూరు దుగరాజపట్నం రోడ్డులో వాకాడువద్ద స్వర్ణముఖిలో కాజువే కట్టడాన్ని గూర్చి మాట్లాడమని రాకపోకల చీఫ్ యింజనీరు వ్రాస్తాడు. కాని దాని ప్రాధాన్యత మద్రాసులోనున్న ఆయింజనీయరు కేమి తెలుసు? దుగరాజపట్నమునుమిటెరీ ప్రధాన్యతగూడావుంది. అది తప్పకకాజువే కట్టతీరాలని బోర్డువారు పట్టుపట్టాలె. పెనుబోలు వెంకట్రామిరెడ్డిగారు ఈకృష్టసటకాయితో గట్టిగా నొక్కాలి. ఈ టైం దాటితే యిక హుళక్కే.

ఇంజనీయరు ఆఫీసులకతాలు:

ఈ ఆఫీసులో అభ్యాసల్లకాలంనుండి ఆడిట్ అభ్యక్షన్లు నిలిచివున్నాయట. ప్రతియింజనీయరు అవనిని పేరపెట్టారేగాని పరిష్కరించ లేదట ఇప్పటికి కొంతమీదకొస్తే సుమారు వ్రాలజీతాలు నిలిపిపెట్టి అహర్నిశం పని చేయిస్తున్నాడట యింజనీయరు.

పరే బాగానేవుంది. ఇంజనీయరు జీతంగూడ నిల్వలోవుంటే అనోకమాదిరి, వారిజీతంమాత్రం తీసుకోనిఉంటే వచ్చేకోద్దగ విషయంకాదు. అది గాక 17 తేదులుదాకా స్వల్పవేతనులకు జీతాలివ్వకుంటే కొంపలెట్లా జరగతవి? నుబ్బిశెట్టి సామానివ్వడు, సుబ్బమ్మ వంటచేయదు, సుబ్బయ్యమాత్రం ఆఫీసులో దేబిరిస్తూ పనిఎట్లాచేయగలడు?

అధికారులోనిత్తా, కలంలో పటిమ, ఉండాలె గాని జీతాలుబిగించా పనిచేయించుకునేది?

రామాంజమ్మ కేసు

కోటంకూరు లేబరుస్కూలు ఉపాధ్యాయిని హరిజన రామాంజమ్మను ఒక రెడ్డియువకుడు బలాత్కారించాడని కోవూరు సబ్ మేజస్ట్రేటు కోర్టులో పోలీసులు కేసుపెట్టారు. వాయిదా 19 తేది. కేసు తీర్మానమైనవెనక కాని దీనిమీద విమర్శచేయడానికి మాకలానికధికారంలేదు.

మత్తైతో మర్డరు

యల్లాయపాళెంలో ఒక వివాహ సంబ్రమ సంఘర్షణలో వివాదమెచ్చి చేతులు చేతులు కలిసాయనీ, ఒకమహమ్మదీయుడు మత్తైతో కొట్టగా మరొక మహమ్మదీయుడు 10 తేది ప్రాంతం చచ్చాడని పోలీసు కేసు.

ఇరువురూ మహమ్మదీయులే అయినందున హిందూమహమ్మదీయ సంఘర్షణ అనే విసుతో యితర పోకిరిచేతులకు ఏమాత్రం జోక్యంలేకుండా పోయిందని యిందుమూలకముగా యావన్మందికి తెలియజేయడమైంది.

స్వతంత్ర నిర్యాణం:

స్వతంత్ర ముద్రణాలయం విక్రయించబడింది. దీనిచే 14 సం॥లుగా శివ రాచకీయపత్రి వాణిగా బెజవాడ రామచంద్రారెడ్డిగారిచే నడుపబడుచుండిన "స్వతంత్ర" పత్రిక ఆగిపోయినది.

ఔను! వసంతఋతువులో మధుర ధ్వనుల దనిపిన కోకిలకు శిశిరఋతువులో ఏమిపని?

రామకాంతం భాగవతార్

నెల్లూరువారిచేత రు 50 లు ఖర్చుపెట్టించి చివర నిమిషంలో ఎగబెట్టాడట. వెనక ఉత్తరాది నటకుల్లోమాత్రమే యీవ్యాధి ప్రబలంగాఉండేది. ఇప్పుడు భాగవతార్లకుగూడా పోకిందా? రామ! రామ!!

చిన్న ముక్కలు

అగస్త్యమహర్షి కోటేశ్వరరావు నాయుడు గారి ఉద్యోగాయుర్దాయం తీరిపోయింది. రిటైరు వివాహం. వారిస్థానే ఉదయగిరి సర్కిల్‌గా మహావ్యైరు సమానోన్నతుడైన సాత్విక మహర్షి ఆనం రంగారెడ్డి స్వార్జితమనుకున్నాడు. ఇది రోహిణి కార్తెకు తర్వాత అనురాధకార్తె వచ్చినట్లుంటుంది.

★

జిల్లాబోర్డు మెడికల్‌స్టోర్‌లో ఆ అవకతవకలేమిటి?

★

జైలు చెణుకులు

—❋—

కృశోధ్యాయము — దంతభగ్నాధ్యాయము — వృద్ధికరంగము—

ఎ. సి. సుబ్బారెడ్డి, ముత్తరాజుగోపాలరావు, ఇడమకంటి బ్రంహ్మారెడ్డి, పింగళి వెంకటసుబ్బయ్య గారలు ఈవారం ఆలీపూర్ జైలునుండి విడుదలై వచ్చారు.

ఎ. సి. రెడ్డి 27 పౌన్లున్నూ, గోపాలరావు 23 పౌన్లున్నూ, బ్రంహారెడ్డి 1 పౌనున్నూ, పింగళి వెంకటసుబ్బయ్య 24 పౌన్లున్నూ తగ్గినారు.

★

ఎ. సి. రెడ్డి గడ్డంపెంచారు. ఘంటసాల మృకండమహర్షి నిర్మితగడ్డంమాదిరి చిక్కనై, నల్లనై, భాసిల్లుచున్నది. ఆయన ఆమెరికానుండి భారతపతితజాతుల నుద్ధరించుటకు దిగిన ఫాదరి అనెడి ఏసుమాట్రియొక్క నల్లటిఅవతారవతారమా యన్నట్లున్నాడు. ట్రంకురోడ్డులో గంటగంటకు "మత్స్యే మత్స్యపానీయం సమర్పయామి" చేస్తున్న గోపాలరావు గర్భమునే కడుపు దిగజారిపోయి పీనుగైవచ్చాడు పాపం! బ్రంహ్మారెడ్డి సజ్జబువ్వ జేళపుచీరు తగ్గనట్లు కనుపడుతున్నాడు. పింగళయ్య నిజమైన వెంకటగిరిరైతు ఎట్లావుండాలో అలా శల్యావశిష్టమై దిగాడు. ఇవి జైలునుండి దిగిన పెద్దల కుశలప్రశ్నలు.

★

ఇక జైల్లోఉన్నవారి కథ:— కాకు సుబ్బయ్యకు జాల్మానా కట్టకుండటమే మెరుగు. ఏమంటే? ఇంకా ఒక నెలవుంటే 10 పౌన్లు హెచ్చి, ఆడపాల కృష్ణయ్యతో పోటీ కేస్తాడు. (తూకంలోనే ఆస్థిలో కాదులెండి)

గెబాల మాజీగ్రామమునసబున్నూ, మేనకూరు శేషన్న పుత్రుడున్నూ అయిన వీర్రాగయ్య ధనరాసుల కాకతో కరిగిపోయి జైలు జేరాడు. ఇప్పటికి 5 పౌ. మాత్రం హెచ్చాడు. దేముడు మేలుజేసి యింకొక 6 నెలలపాటు వీలుండి ప్రభుత్వం అంగీకరించేట్టుంటే హోమ్ మినిస్టర్ మేనకూరు హరిశ్చంద్రారెడ్డిగారికి ఫిజికల్ కేప్టరుగా తయారుకావొచ్చునని హెల్తువత్రిక అంటున్నది. వీరికొకనాడు జేలు అనే వృశ్చికం కుట్టిందనీ ఏదో కొంచెంసేపు బాధపెట్టి నిమ్మళించిందని వార్త.

ఇక మీకున్నూ వారికుటుంబానికిన్నీ ఒక సంతోషవార్త చెవినవేస్తాను. మా హనుమారెడ్డి గారి రాచకీయ అంతరంగికప్రత్యర్థిన్నీ, రోహిణి కార్తెలో సైతము రెండుదినుసులు పరిపించుచున్న నిత్యదాత అభినవ వరుణ దేముడున్నూ అయిన మా బొమ్మారెడ్డి సుబ్బరెడ్డిగారికి 32 పండ్లున్నూ ఊడగొట్టారట. అంతే ఊడబెరికాగన్న మాట. ఈ ఓపనింగ్ కార్యనిజరిపిన కబీర్‌దాస్ ఏ. సి. సుబ్బారెడ్డిగారికి మాధన్యవాదాలు. మరి మేమేగాదు జేమూరు లక్ష్మయ్యగారు సైతము కోశ చిన్న రిక్వెస్టొకటున్నది. ఆదారికే మద్రాసువచ్చి మంగలశాస్త్రిగారి కాంటినెంటల్

కోవూరు S. M. కావలి C. I. నరసనల్లా పోడు కోపడం ఎచ్చే! బాగుండలేదే?

★

కలువాయి మహమ్మదీయులు రాలీకోరేది విజ్ఞులే హిందూయువకుల్లారా ముక్కారబట్టు పదిలంది. నీక్షబలపాటితనం నూడకుముమా!

★

గూడూర్లో గత 10 తేది ఒకయిల్లు నడికున్నమంటలెగి తగిలబడిపోయింది. లేనయ్యనాయుమా! ఇది శాపమా, ఓటుర్జిప్రక్రియా, తగులబెట్టడమా, పొరపాటా?

సెల్యూక్‌లో (చూడామణి శాలూకూ) 13 అంగుళాలకంటె పెరగను అనిధిక్కరిస్తున్న వాలుగరు వెంట్రుకలచేత కీళవించబడ్డ ఆ ధమ్మిల్ల బంధము (వెంట్రుకలముడి) ను గూడ తీసివేసి అందమైన బోడినోటిరోడను, చక్కని క్రాఫింగు తోడను, దీపాలను వెందలంట గోరిన విశాల ముఖమంటపంతోడను మాకు ప్రత్యక్షం కావలసిందని శేషురెడ్డిగారికి, 14 లక్షల మందల ప్రజల పక్షమున విందుమన్నాము.

★

ఆలీపూర్ జైలుకుగూడా ఒకనాగుపాము విజిట్ చేసిందట. కాని దీనిని అహింసావాది బాపినీడు గారు చంపుటకు ప్రాప్తం లేకపోయినందులకు విచారిస్తున్నాము. ఉడకు హింసావాదులైన ఆ వార్డర్లే చంపినారు. హింస అనుకోకుండా మన సత్యాగ్రహులే ఎవరన్నా చేయి చేసుకొనిఉంటే 5 దినాలు రిమిషన్ వచ్చిఉండేదిగదా!

★

అల్లూరు పర్వతరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారు ఈ నె 26 ది విడుదలై నె 27 ది యశ్వ్రెస్‌లో వస్తారు. —చిత్రగుప్తుడు.

వేగూరులో వ్యవసాయకూలీలసభ.

శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారి అధ్యక్షతన వేగూరులో 16-7-41 తేదీన సుమారు 300 మంది వేగూరుఫిర్కా వ్యవసాయకూలీలు సమావేశమై కొన్ని తీర్మానములను గావించి, ఆదుపరి ఫిర్కా సంఘమును ఎన్నుకొనిరి. సభలో శ్రీ యం. కాల సుబ్రహ్మణ్యం, మండి జగన్నాథంగార్లు మాట్లాడిరి. సభానంతరం కూలీగేయములు పాడుచూ కూలీలు స్వగ్రామములకు వెళ్లిరి.

శ్రీ కె. రాజగోపాల్‌గారు అధ్యక్షులుగా వేగూరుఫిర్కా వ్యవసాయ కూలీల సంఘము ఏర్పరుపబడినది. —ఒక విలేఖరి.

వై. వి. రావుగారు

సుప్రసిద్ధ ఫిలిం డైరెక్టరు వై. వి. రావుగారు శాంతాఆప్టే నటించిన తమిళ 'సావిత్రి' చిత్రాన్ని పూర్తిచేసుకొని యీనెల 7 తేది కలకత్తా నుండి రైలుదేరి 9 తేది ఉదయం మద్రాసుచేరుతారని ముందువార్త. అట్లే చేరియుంటారని నమ్మకం.

రాపూరు డాక్టరు.

మందులిచ్చే విషయంలో డాక్టరుగారు పిలలను దగ్గరతియ్యవలెనుగాని, డబ్బు లేనివారిని కసరడం, మొదలగు కంప్లైంట్లురావడం బాగాలేదు. —ఒకరు.

గుంటూరుజిల్లా రైతుసంఘ కార్యవర్గ సమావేశము.

ఈసమావేశం 28-7-41 లో గుంటూరుజిల్లా బోర్డు ప్రెసిడెంటుగారి లాడ్జిలో జరుగును ముఖ్యమైన ఆలోచనావుంది.

జపాను క్యాబినెట్టు.

ప్రిన్సు కోనోయీగారి నాయకత్వమున నూతన మంత్రివర్గమును స్థాపించుటను చక్రవర్తి గారంగీకరించిరి.

సింహావలోకనము

విశ్వవిద్యాలయములో సంస్కృతం వేదాంతము

అన్నామలై విశ్వవిద్యాలయ వెండికేలువారు ఫిలాసఫీ సంస్కృత శాఖలు పోనవ్వ కారగితుల నంది రిలిపి వేయుచరెనని కావించిన సూచనకు "ఇండియన్ సోషల్ రిఫార్మరు" పత్రిక ఇట్లు వ్రాసినది.

"ప్రపంచములోని ప్రధాన విశ్వవిద్యాలయములన్నింటిలోను సంస్కృత పాఠములను చెల కొల్పి యుండగా, భారతదేశములో యూరోపియ యుండు విద్యావైపుల్యమును బడయుటకు భారతీయ విశ్వవిద్యాలయములందు స్థానము లేకపోవుట మన గౌరవమునకు భంగముకాదా 19-వ శతాబ్దములో వేదాంతమంటే లోకములో నిరసన ముండినది గాని, యూరోపియులు వ్యక్తులును, వారిలును స్వీకము వద్దిలులనిపోవ నడచు కొనుటకు వేదాంత మార్గ్య పరిశీలనమని గ్రహింపబడు చున్నది."

★

నూటికి 90 మంది నిరక్షరకుక్షులు

భారతవర్షములో విద్యాభ్యాసము ఏల జరుగ లేదని వేయబడు ప్రశ్నలకు మాలను ఏలుమందు వారు ఆ నేక కుంటి సమాధానాలు ఇస్తుంటారు. గానివిలో ఆటంకములు కల్పిస్తునే ఉంటారు.

నేను వీరుచెప్పే కారణాలన్ని బ్రిటీషువారు ఈ దేశంలో పొమ్మిలోక పూర్వం ఉండినదే. మంఫిలే వారిదేశమునకు వచ్చినదికి వనము నేటి కన్న ప్రాథమిక విద్యాభివృద్ధి ఎక్కువ అభివృద్ధి నొందియుంటమని తెలుపుతూవుంది.

"బ్రిటీషువారు బంగాళమును ఆక్రమించుకొ నక పూర్వము ఒక బంగాళమునందే 80,000 పాఠశాలలుండినవని మాక్సుముల్లరు పండితుడు మునుపటి రిపోర్టులు, ఉద్యోగుల రికార్డులను బట్టి వ్రాసినాడు అంటే ప్రతి 400 లకు ఒక పాఠశాల ఉండినది. పూర్వపద్ధతి నవలంబించే ప్రతి హిందూ గ్రామములోను బిడ్డలకు వ్రాయుటా, చదువుటా, లెక్కలు కట్టుట నేర్పుచుండెను. తెలియును. ఎప్పుడు మనము గ్రామపద్ధతులను నిర్మూలించితి మో (బెంగాలులోవలె) అచట గ్రామపాఠశాలలు అదృశ్యమైనవి అని లక్ష్మోపండితుడు తన బ్రిటీషు ఇండియా అను గ్రంథములో వ్రాసినాడు."

విద్యా ప్రచారమునకు గల కష్టములలో గవర్న మెంటువారు చూపే కారణాలలో ఆ దేశభాష లుండుట కష్టమైనదని అంటారు. పెద్దభాషలు ఇండియాలో 20 గలవు. చిన్నభాషలు 100 లేక 150 గలవు నిజమే. వానిలో కొన్నింటికి లిపి కూడా లేదు సరి లిపిలేని భాషలు కలవారు కొండజాతులవారు, వారి సంఖ్య 8,280,347. ఇండియా జనసంఖ్య 1931 ప్రకారం 352,837,778 దీనినిబట్టిచూస్తే చదువుటకు భాషలు గలవారు, లిపిగలవారు 323,130,000,90% నిరక్షరులుగ నుండుటకు ఏమి కారణము?

సోవియట్ రష్యాలో చూడండి

మన దేశమునకన్న ఎక్కువభాషలు వారిదేశములో కలవు. వారికికూడా లిపిలేని భాషలున్నవి. విప్లవమువచ్చిన తర్వాత రష్యాలో నూటికి 90 పైన చదువుకొన్నవారున్నారు. 2 శతాబ్దములు నాటవాళ్ళుయా దేశంలో నూటికి 10 మంది కూడా లేరు.

★

"మనము వీలాగున వర్తకజాతియో, భారతీయులుకూడా వర్తకజాతివారే. వ్యాపారాన్ని వారెప్పుడునూగాని నిర్లక్ష్యము చేయరు. మతవిషయము లందును, సాంఘిక వ్యవహారములలోను, వ్యాపారమును వారు మరువరు. తీర్థయాత్రా స్థలములందు గాని, పుణ్యక్షేత్రములందు గాని, భారతీయులు, అన్నిరకముల వస్తువులను విక్రయించుటకు సంతలను ప్రవర్తింతురు. ఇండియాలో వర్తకము, మతము సోదరీమణులు. ఒకదానిని వదలి మరొకటి యుండుటను కన్పడరు. —సర్ థామస్ మన్రో

వర్తకము, పరిశ్రమలు నశించిన నేడుగదా మన మెంత వ్యవసాయ దేశముగ పరిగణింపబడు చుంటిమి?

★

బ్లాక్ హోల్ కథ

కలకత్తాలో "బ్లాకుహోల్" కథ అసత్యమని నిర్ధారణ కాబడినందున ఈకథ పాఠ్య పాఠ్యపుస్తకములలో ముద్రింపరాదనియును, ఆకథను గురించి పట్టీకు చరిత్రాపత్రము లాగరాదనియును బెంగాలు గవర్నమెంటువారు ప్రకటించి యుండిరి. సింధు గవర్నమెంటువారుకూడా బెంగాలు గవర్నమెంటువారి ప్రకటన ననుసరించిన ప్రకటన గావించిరి.

ఇతర రాష్ట్రములవారు ఈప్రకటనను అనుసరించుటయే గాకుండా, పాఠ్యచరిత్రములు జాతీయతా జనకములుగ నుండునటుల రచింప ప్రోత్సహింపరా.

★

వర్గ ఐక్యతకు రు 1,00,000

సింధురాష్ట్రములోని హిందువులకును, ముస్లిములకును మధ్యకలహములు రూపుమాపుటకును, ఐకమత్యమును సమకూర్చుటకును సింధు శాసన సభవారు రు 1,00,000 మంజూరుచేసిరి.

సక్కూరు ఘోరములంతటికి ప్రాణత్యాగము కావలసి వచ్చినది. రెండు తెగలమధ్య సుహృద్భావమును కలిగించుటకు గవర్నరు రాష్ట్రములందు కూడ ఈలాంటి ప్రయత్నమునకు గవర్నమెంటు వారు పూనుకొనినచో మనకండ్లయెదుట ప్రతిదినము చూచే మతకలహములు ఏనాడో రూపుమాసి పోయి యుండవా? ఈ సుహృద్భావ మెవరికి కావాలి?

★

బెంగాలు ప్రధాని.

బెంగాలుప్రధాని హక్కు గారితత్వం ఎవరికీ బోధపడేట్లు లేదు. విశాలమైన హిందూ-ముస్లిం సఖ్యత వాంఛింపుచూ, ప్రాణాలను తనవిడిచిపెట్ట నందుకోని అపాయస్థలాలలో పనిచేసే వి. సి. ముఖర్జీతో కూడాకలిసి యీహక్కు గారు హిందువుల ముస్లిములు పోరాడుకోవద్దుఅని విజ్ఞాపన చేశాడు. తాను ముఖ్యమంత్రిఐన మరునాటినుండి ఈపా హెలుగారు నిరంతరం గావించిన తీవ్ర మతోద్రేక ఉపన్యాసాల ఫలితంగా కదా నేడు యీ విపరీతపరిస్థితులు ఏర్పడ్డవి? ఒకచేత్తోనం చేస్తే, ఇంకొకచేత్తో మెల్లకెత్తుతుండా!

ఆ హాంథ్రా లెక్కలుఎత్తి ఎన్నిమాసాలైంది, అన్నిరాష్ట్రాలలోను యీ మొత్తాలు వివరాలు సహా ప్రకటించి ఎంతకాలంఐంది, ఇంతవరకూ బెంగాలులోని జనసంఖ్య మొత్తముగాని, వివరాలుగాని గవర్నమెంటువారు ప్రకటించలేదు ఎందుకయ్యా అనపృంటాంటే పిట్టుందితక్కువ అంటారు. లెక్కగా పనిజరగడంలేదు అంటాడు పంటిజవాబులు చెప్తుంటే బహిరంగ రహస్యం తెలియనివారెవరూ? ఇతరగలాటా యీవిషయంలో జరుగుతావుంటే, నిర్భయంగా, ఈ శాఖకు

ప్రధానోద్యోగిగా ఉండిన ఒక యూరోపియనును ఆఫీసరును మార్చివేసి వారిస్థానే ముసల్మాను ఉద్యోగిని నియమించారు. బెంగాలు గవర్న మెంటువారు ఏమిసాకులైనా చెప్పేరు, పాఠకులారా, మీకేమితోస్తుంది?

★

దుష్ప్రచారము

బ్రిటిషు పరిపాలనము వలన ఇండియాకు గలిగిన విపరీతములైన లాభములను గురించి తెలుపుచూ, వానిలో అంతరంగిక, బహిర్గత శాంతిసంరక్షణము అగ్రగణ్యమైనదని ఇటీవల ఇంగ్లండులో పార్లమెంటునందు ప్రచారము చేయబడినది.

ప్రతిదినమూ ఏదో ఒకచోట హిందూ-ముసల్మానుల కొట్లాటలు, పోలీసుకాల్పులు వింటూనే ఉన్నాము. ఇది అంతిరంగిక శాంతికి నిదర్శనము.

భారతదేశ సరిహద్దులలో బందిపోటులు, దోపిడీలు, దురాపహరణాలు, కోపిడిగాండ్ర మూలమున జరుగని రోజులులేవు. ఇది బహిర్గత శాంతి సంరక్షణకు నిదర్శనము. అబద్ధములాడినమా, పదిమందిని మెప్పించదగినట్లు పలుకుట తెలివిగల వారి లక్షణము. ——

నమ్మకమయిన నగలవర్తకులు

గుండాల పేరారెడ్డి

చిన్నబజారు - నెల్లూరు.

మీకు కావలసిన నగలు సిద్ధముగా తయారు చేయబడి యున్నవి. లేనిచో ఆర్డరుయిస్తే వెంటనే చేసి యివ్వబడును.

డాక్టర్ శ్రీపాదకృష్ణమూర్తి శాస్త్రి బెజవాడ (లేక) రాజమండ్రి

వారి యీక్రింది మందులు యీక్రింది వ్యాధులకు అమోఘముగ పనిచేయును.

ఆరోగ్యసుధ

సమస్త పైగ సహాయవ్యాధులకు 60 మా. 4-0-0

స్త్రీ సుధ

స్త్రీల సమస్త గర్భాశయవ్యాధులకు ,, 3-0-0

ఆనందసుధ

బలహీనత, సమస్తవ్యాధులకు 8 జే॥ 2-8-0

ప్రదరామృతము

స్త్రీల శ్వేతరక్తప్రదరములకు 60 మా॥ 4-0-0

ప్రమేహ సుధ

సమస్త శుక్రనష్టములకు 60 మా॥ 4-0-0

రత్నసుధ

చర్మవ్యాధులకు, రక్తవ్యాధులకు 60 మా॥ 4-0-0

దివ్యసుధ

గర్భిణీస్త్రీల సమస్తవ్యాధులకు 60 మా॥ 4-0-0

సర్వసుధ

మస్తిష్కమైథునము, నరములబలహీనతకు ,, 10-0-0

ఇంకను శాస్త్రీయమును సమస్తాయుర్వేదౌషధములును, అత్యుపయోగకరములును వైద్యగ్రంథములును దొరకగలవు. కేటలాగు ఉచితం.

నకలుమందులను చూచి మోసపోకుడు.

40 సంవత్సరములుగా ప్రఖ్యాతి జెందిన

దివ్యామృతము

అమృతాంజనము





తామర మందు

సకల విధములైన చర్మ వ్యాధులను

రెండేపూతలతో

నిర్మూలము చేయును

మునిపుంగవుని మహామహిమ.

రు 5000 బహుమతి

24 ఘంటలలో మీరు యౌవనులు కావచ్చును.

'గోల్డన్ పిల్సు' అత్యద్భుతమైన శాస్త్రపరిశోధన. దీనిని సేవింప మొదలుపెట్టిన 24 గంటలలోనే 15 సం॥ల చిన్నవారగుదురు. ఆరోగ్యమును కలిగించును. దేహదార్ఢ్యము, శక్తి, వీర్యమును. నీరసము, జ్ఞాపకశక్తి తగ్గుట, నిద్రపట్టకుండుట, మానసిక శారీరక బలహీనత మున్నగువాటి బాధపడుచుండిన మీకు క్రొత్త ఆశవున్నది ప్రసిద్ధిగాంచిన యీమందు మీకు యౌవనపటుత్వ మునిచ్చును. దీని అద్భుతప్రభావమును స్విట్జర్లండులో మొక్కలపైనను, చెట్లపైనను వాడి చూచిరి. వాడిన ఆకులుకూడ మళ్లీ మామూలుగ చిగురువచ్చినవి. దీనిని సేవించిన ముఖలావణ్యము అవయవసౌష్టవము నూటికి నూరుపాళ్లధికమగును. వెంటనే 'గోల్డన్ పిల్సు' సేవింప మొదలిడుడు. మందు సేవించుటకుముందు మీతూనిక చూచి తర్వాత వారముతో తేడా గమనించండి.

హెచ్చరిక:- మా అద్భుతపరిశోధనలో ప్రభావములేదని ఋజువుచేయు యెవరికైనను రు 5000 లు రొక్కము బహుమతి యొసంగబడును. శ్రీ ఫురుమాట్ల కేను పిన్నంభింమటుకు యింతకంటె వేరువ్వెలేవు.

30 దినాలు సీసా 5—0—0

15 దినాలు ,, 3—0—0

డా॥ ఎ. సాంబమూర్తి, చికాకోలు

తునిలో జమీన్ రైతు సభ

తే 26-7-41 దీ యీ క్రింది వివరముల ప్రకారము 5-వ ఆంధ్రరాష్ట్ర జమీన్ రైతు మహాసభయున్నూ, ఆంధ్రశ్రామిక ధర్మసాధక సంఘ ప్రారంభోత్సవమున్నూ, ఆంధ్రకాంగ్రెస్ ప్రచారక సమితి సభయున్నూ, (తూర్పుగోదావరి) తునిలో కాలోనేషన్ సత్రమందు జరుగును.

*

5-వ ఆంధ్రరాష్ట్ర జమీన్ రైతుమహాసభ

అధ్యక్షులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు.

విషయము : వార్షికనివేదిక, ఆయా జమీందారీలలోని రైతుల పరిస్థితులు, కష్టములు, విధానము, నూతన సాధారణ వర్గాది నిర్మాణము, నిబంధనావళి ఇటీవల మదరాసు ప్రభుత్వంవారు జమీందారీలలోని రైతుల కష్టములను గూర్చి, తమతమ జిల్లాకలెక్టరుల ఎదుట ఆందోళన చేయవలసినదిగా యీ సంఘమువారికి తెలియజేస్తూ వ్రాసిన వుత్తరము మొదలైన అంశములను గూర్చి యోచించబడును.

కాలము : ఉ॥ 9 గం॥ మొ 10 గం॥వరకు విషయ నిర్ణయసభ. మ॥ 12 గం॥ మొ 4 గం॥వరకు మహాసభ.

ఆంధ్రరాష్ట్ర జమీన్ రైతు సంఘము వారి నిబంధనలు, విధానము సంగీకరించి సభ్యత్వరుసుం రు 0-2-0 న్నూ, ప్రతినిధి రుసుము రు 0-8-0 న్నూ, చెల్లించు జమీన్ రైతులు, ఎస్టేటు సంఘ ప్రతినిధులు, జమీన్ రైతు ప్రచారకులు, ప్రతినిధులుగా విచ్చేయవచ్చును. ప్రేక్షకులకు ప్రత్యేక స్థలము ఏర్పాటు చేయబడును. సభానిబంధనలు, ప్రతినిధి ప్రేక్షకులను గూర్చియు నిర్ణయాధికారము రాష్ట్ర జమీన్ రైతు సంఘము వారికైయున్నది.

*

ఆంధ్రశ్రామిక ధర్మసాధన సంఘ ప్రారంభము

ఆంధ్రదేశంలోని కార్మిక, కర్షక, కూలీ, కొండజాతి ఏనాది మొ॥ (శ్రామిక) జనసామాన్య ఉద్యమాలకై పనిచేయు సంఘాలు ప్రచారకులు, అన్యోన్య అనుభవాలు, అభిప్రాయాలు తెలుసుకొను పెండవలెననియు, దేశపరిస్థితులు, సభ్యతను గమనించుచు ఉద్యమాలను నడిపించుట అవసరమనియు తలచే ప్రచారకులతో యేర్పడిన సంఘ ప్రారంభము.

కాలము : ఉ॥ 8 గం॥ మొ॥ 10 గం॥వరకు.

*

ఆంధ్రకాంగ్రెస్ ప్రచారకసమితి, సభ

విషయము : ప్రచారకసమితివారి కార్యక్రమ నివేదిక; చనిపోయిన కాంగ్రెస్‌వీరుల గౌరవచిహ్నంగా కొవ్వూరులో నిర్మింపబడుచున్న వీర సంస్మరణమందిరము, దాని కార్యక్రమానికి ధన సహాయము, ఛాయాపటములు, జీవిత భోగట్టాలను సంపాదించుట; కాంగ్రెస్ ప్రచారకుల ప్రస్తుత పరిస్థితులు.

కాలము : సాయంత్రము గం॥ 6 లు మొ॥ 8 గంటలవరకు.

—కార్యనిర్వాహకులు.

సింహపురి వ్యాయామమండలి, నెల్లూరు.

5-7-41 తేదీన జనరలుబాడీమీటింగు జరిగినది. కార్యనిర్వాహకులను ఎన్నుకొనిరి. శ్రీ కె. యస్. సుందరరామారావు గారిని అధ్యక్షులుగా ఎన్నుకొనిరి

* రష్యాబలం *

పలువురి పొగడ్తలు

రష్యా - ఫిన్లాండు యుద్ధాన్ని సమీక్షచేస్తూ "టైమ్సుపత్రిక" 1940 మార్చి 17 తేదీ సంపాదకీయంలో ఇలా వ్రాసింది.

"ప్రాథమిక శక్తులను అంతటి అచిరకాలంలో సరిదిద్దుకోగల సైన్యం ప్రపంచంలో మరే దేశములోనూ కానము గతానుభవములను మననం దుంచుకొని, ఆ లోపాలను అంత త్వరగా మరేసైన్యమూ సరిచేసుకోలేదు ఈ ప్రపంచంలో"

రష్యన్ విమానములను గురించి ప్రసిద్ధ అమెరికన్ జర్నలిస్టు 'లెజ్ మిల్లర్' ఇలా వ్రాశాడు.

"రష్యన్ విమానచోదకులు ఉత్తమమైనవి. అంతేగాదు ప్రపంచంలోకెల్లా ప్రసిద్ధిగాంచినవి. నేను చూచిన ఇతరదేశాల టాంకులకన్నా రష్యను టాంకులు ఎక్కువ వేగంపోతాయి. రష్యన్ టాంకులకు అమర్చిన ఆయుధాలు చాలా ఉత్తమమైనవి. రష్యన్ సైనికులు క్రమశిక్షణకు ప్రసిద్ధిగాంచారు."

రష్యాలో 1934 నుంచి జరిగిన పర్జలు (సోవియట్ ద్రోహులను చెండాడుటలో విధించిన శిక్షలు) సోవియట్ సైన్యాన్ని ఒకవిధంగా బలపరచాయే గానీ, ఏవిధంగాను అశక్తపరచలేను సోవియట్ విద్రోహులను పదవులనుంచి తొలగించి శిక్షలు విధించుటచే సైన్యంలో చీలికలు కావటానికే అవకాశంలేకుండా పోయింది.

కడపటి వార్తలనుబట్టి సైనిక సంఖ్యలో జర్మన్ - సోవియట్ ప్రభుత్వాలు పరిసమానంగా వున్నాయి అని తెలుస్తుంది. కానీ జర్మనీకి రెట్టింపుసంఖ్యగా టాంకులు వున్నాయి రష్యాకు.

విమానబలం

విమాన బలాబలాలు చూదాం. యుద్ధరంగంలో ఆరువేల జర్మన్ విమానాలు పాల్గొంటున్నాయట. కానీ వాటిని 4 వేల రష్యన్ విమానాలే ప్రతిఘటించుతూవున్నాయి. దండయాత్ర సాగించేవారే ఎక్కువ నష్టాలకు తయారుగా వుండాలి. అందువల్ల 4 వేల విమానాలే చాలనుకుంది రష్యా. అవసరమైతే ఎంకెన్నో వేల విమానాలను రణరంగముకు పంపగలదు రష్యా.

రాయిటర్ విలేకరి ఇలా వ్రాశాడు ఈమధ్య.

"పారచూట్ దళములను సృష్టించి, అభివృద్ధిచేసిన రష్యా, ఒక్కసారి టాంకునిండా పెట్రోలు పోసుకొని రష్యానుంచి ఎక్కడా దిగకుండా అమెరికాకు ప్రయాణం చెయ్యగల విమానాలను సృష్టించిన రష్యా విమానబలమును శంకించే వారెవరు? హనుమంతుని ఎదుట కుప్పిగంతులే నేటి జర్మన్ పారచూట్ చర్యలు. విమాన విహారాలు...అన్నీకూడా. రష్యన్ ప్రజలందరకూ, పారచూట్ ట్రెయినింగ్ పరిపాటయి పోయింది. నిత్యకృత్యములలో ఒకటైపోయింది. ఏ పార్కులో చూచినా, పారఛూట్లే...ఆకాశమంతా పారఛూట్ విహారాలే.

నౌకాబలం

సోవియట్ నౌకాబలమును గురించి 'డెయిలీ టెలిగ్రాఫ్' పత్రిక ఈవిధంగా వ్రాసింది.

రష్యా - జర్మనీలమధ్య గొప్ప నౌకాయుద్ధం జరుగుతుందని తలంచలేము కొద్దిపాటి సముద్ర యుద్ధాలు మాత్రం జరగవచ్చు తీరసంరక్షణకు. నీటిలో మందుగనులు పాటుట, సబ్‌మెరైన్ చర్యలు... ఈరెండు ప్రాముఖ్యత వహిస్తాయి ఆ నౌకా యుద్ధంలో.

ప్రపంచంలోని మరే దేశానికన్నా కూడా రష్యాకు సబ్‌మెరైన్స్ ఎక్కువగా వున్నాయి. కనీసం 170 సబ్‌మెరైన్స్ వున్నాయి. అందులో 200 టన్నులవి 50 సబ్‌మెరైన్స్ బాల్టిక్ సముద్రంలోను నల్లసముద్రములోను సైన్యాలమజేర్పే శత్రునౌకలను ముంచటానికి ఈ సబ్‌మెరైన్స్ ఉపయోగపడతాయి.

మరో గొప్పఆయుధం

రష్యాకు మరొక గొప్ప ఆయుధంవుంది 1904 నుంచీకూడా, అది "మెకానికల్ మైన్" యీ మెకానికల్ మైన్‌ను వుపయోగించి, 1904 లో ఆర్థర్ రేవుపై దండయాత్ర సాగించుటకు బయలు దేరిన జపాన్ యుద్ధనావలు ఆరింటిలో రెంటిని, నాల్గు క్రూయిజర్లను, ఆయిదు ఇతర యుద్ధనౌకలను ముంచేశారు.

వీటన్నిటికీమించిన బలం ఒకటి - సైనికుల చిత్తప్రవృత్తి, వుత్సాహం - అవసరం యుద్ధంలో విజయం సంపాదించాలంటే రష్యాను గురించి ఆమూలాగ్రంగా తెలిసిన సర్ బెర్నార్డ్ పేర్స్ ఇలా వ్రాశాడు. మాంచెస్టర్ గార్డియన్ పత్రికలో.

"రష్యన్ సైన్యంలోని క్రమశిక్షణ ఆదర్శప్రాయం. తన విధులేమిటో బాగా తెలుసు. జార్ కాలపు సైన్యానికి, నేటి రెడ్ ఆర్మీకి యెంతో భేదంవుంది. ఆకాలంలో సైనికులకు ఆయుధాలకు ఆహారానికికూడా కొరతే. కానీ రెడ్ ఆర్మీకి ఆ లోటేలేదు. పంచవర్ష ప్రణాళికల మూలాన ఆయుధాలు అమితంగా వుత్పత్తిచేశారు. ఆహారముకు లోటుకే లేదు. సైనికులందరూ చదువుకున్నవారు. వారి తలిదండ్రులు - రైతుకూలీలు. అందరూ ఒకసారి ఒకానొక మాల్ని వస్తువిర్మాణం విషయమైచెప్తె, ఇక అల్లుకుపోయే శక్తిగల టెక్నిషియన్స్ ఇక రెడ్ఆర్మీ కేమి తరుగు.

—వాహిని.

పందలపాక చేనేత బట్టలు

మామిల్లులో తయారగు ప్రశస్తమైన ఎబ్బపత్తి నూలుతో, క్రొత్తరకం గళ్లపట్టింపు తానులు- అందమైన అంచుల పంచెల చాపులు - కండువాలు - సాదాతానులు - సీమగుడ్డలను మించి మాపరిశ్రమ ఫలితాన్ని వెలిబుచ్చే అన్నిరకములైన చేతబట్టలను తయారుచేసి స్వల్ప ధరలకే విక్రయించుచున్నాము. దేశాభిమానులు మాబట్టలకొని స్వదేశపరిశ్రమలను ప్రోత్సహించండి.

నెల్లూరు జిల్లాకు మాయేజంట్లు:	చిత్తూరు, నార్తుఆర్కాడు జిల్లాలకు ఏజంట్లు
శ్రీ బొండా రామకృష్ణయ్య అండ్ కావలి నరసింహాగార్లు	శ్రీ నంద్యాల కుప్పుస్వామిశెట్టి అండ్ సన్సు వారు
హోల్ సేల్ బట్టల వర్తకులు	హోల్ సేల్ బట్టలవర్తకులు, చిత్తూరు.
స్టోన్‌హౌస్‌పేట :: నెల్లూరు.	

వివరములకు

ది ఇండియన్ హేండ్-లూమ్ టెక్స్‌టైల్సుకంపెనీ,
పందలపాక- రామచంద్రపురం తాలూకా, తూర్పుగోదావరి జిల్లా.

మీరు కోరిన నగలు
క్రమమైన ధరలకు
—నాణ్యమైన పనితనము—
—అందమైన రకములు—
—ప్రతివస్తువు గ్యారంటీ—
రాధాగోపాల్ కంపెనీ.,
వెండి, బంగారు నగల వ్యాపారులు,
305 & 306, చిన్నబజారు,
నెల్లూరు.

ఒక కప్పు టీతో



నూతనోత్సాహము పొందుము

★

'టీ' మేలయిన పానీయమని ప్రశంసింపబడినది. నర్సూస్ టీ అన్ని పానీయములలో శ్రేష్ఠమయినది.

★

నర్సూవారి ప్యాకింగులలో మేలురకము పరకు కలదు. ప్యాకింగులు, వెలలు అతి నరసమయినవి.

నర్సూస్
మాన్యుఫాక్చరింగ్.కో.
సేలం

దక్షిణ ఇండియా అంతటను బ్రాంచీలు కలవు.
ఉల్లాసమునిచ్చు ఉత్తమ పానీయము.
T.G.N. 2

కుష్ఠు బొల్లి : వగైరా

కుష్ఠు, బొల్లి మేహముచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స: కేటలాగు ఉచితం: బి. రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు) ప్రొప్రయిటరు జి. వి. రెడ్డి, గోపాలపురం. తూ॥ గో॥ జిల్లా

రిక్షా యానము

బాతాఖానీ

విశ్వామిత్రుడు

రిక్షా యానము

రంగనాథుని తిరునాళ్ల సందర్భములో సంతపేట, రంగనాయకులపేట మధ్యలో వెలకొల్పబడియున్న రంగులరాట్నం పరిసరములో నిర్వురు యానాది పడుచులు నిలుచుండి ఒకామె మరియొకామెతో "అక్కా రంగులరాటము ఎక్కుదామా, రిక్షాబండి ఎక్కుదామా" అని అడిగినది. రంగుల రాటమని యొకరు, "రిక్షా" అని యొకరు వాదులాడి చివరకు రిక్షాలోనే యిద్దరు ఎక్కి సవారి సాగించారు. అప్పుడు రిక్షాయానములోయున్న కష్టాదివిశేషము నాకు గోచరించి వారివెంటనే కొంతదూరము పోతిని. వారిద్దరు రిక్షాలో కూర్చొని పోవుచు రోడ్డులోని జనులను క్షమాపణ కోరునట్లు లజ్జా భావముతో రిక్షవాలాకు మొదలు పాగిరి. కొందరివేళ్ళ "మీరు క్రిందనడిచినవార్లతో చేత మాకంటే తక్కువవారు కారులే" అనునట్లు సగౌరవంగా చూస్తూ యానంసాగించారు.

అప్పటినుండియు ఎప్పుడు రిక్షాలో పోవుచున్నను కొంచెం విమర్శ దృష్టితో చూచుచూ అట్టివారిని వారివారియొక్క చిత్తవృత్తులనుబట్టి కొన్ని క్లాసులుగా భాగించితిని.

1 వ క్లాసు.

రిక్షా పడిమయములో వెలపై గోడయున్నట్లు ముందుకు వంగక వెనుకకు వ్రాలక కూర్చొని నేత్రములను ఇటునటుత్రిప్పక ముక్కుకు సూటిగా చూచుచు తాను సూర్యుడైనట్లును, రోడ్డుపైన గల తక్కిన జనులెల్లరు తన్ననుసరించి తిరుగు చిల్లరగ్రహములైనట్లును భావించు సుస్థిరమతులైన స్థవిరులు కొందరు. "ఇదెల్ల ఒకటా" అన్నట్లు ఎక్కడికిపోయినా ఇచ్చేది ఒకటా వీరను. వీరి ఉనికి చూస్తే వారు పొయ్యే రోడ్డునహో వారికోసమే వేసినట్లు కనుపిస్తుంది. ముఖముపై కొరతలేని, వెలవడి చెదరని చిరునవ్వు గోడ గడియారముయొక్క Pendulum సమగతితో నడయాడినట్లు. సమరాశిగా కొలచినట్లు ఇంచుకంత ప్రసరిస్తుంటుంది. వీరినిచూచినప్పుడు వీరు పొయ్యేదేగా భూమధ్యరేఖ అన్నట్లుంటుంది. ఆరోగాల జలరోగాలు లేక మంచిస్థాయిలో పాటపాడినట్లుంటుంది.

2-వ క్లాసు.

రిక్షాపీఠంలో గమరమి మధ్యభాగంలో ఒక టిన్నరి పెదవులను ప్రక్కవాలుగా మోపి ఒక్క విప్రనమాత్రమే [illegible] "ధిక్కారమును నేనుచా- నేనిపుడు ధిక్కారమును సేతు" అన్నట్లు రణరంగమునకు వెడలు సైన్యాధిపతివలె, శక్తి లేనివాడో ఆమే చావలె కన్నట్టు [illegible] ప్రపంచము నెదిరించి, బెదిరించి, జయించుటకై సృష్టికర్తచే ప్రత్యేకముగా మూసలో పోతపోయబడిన వీరాధివీరులు వీరు పరిశీలించిన రిక్షాకాను, [illegible] గమనము. [illegible] అంటే తమవాళ్ల "ధము కాదు. పూర్వం అర్జునుడు, కర్ణుడు [illegible] యుద్ధంచేసిన రథము. [illegible]

పోవు మరాజలకీమైన కేంద్రసైన్యము. పైనున్న ఆకాశము వీరియొక్క ఛత్రము. ఒకవేళ చినుకులుపడుచున్న అవి దేవతలు కురిపించుచున్న పుష్పవర్షము. తను విజయయాత్రకు ఏ బండియైనను అడ్డమువచ్చెనా కోపఘూర్ణిత మనస్కులై ప్రళయసమయమునవ్వ గర్జన్యానుకారులై రిక్షా గిధమునుండి లంఘింప ప్రయత్నించుచున్నట్లుండురు. వీరి రిక్షాను లాగువాడు ఏనాడు అంకడుగాడు. సర్వాలంకారశోభితమైన పానీకక తురంగము. కరమునలంకరించిన బీడీ బీడీకాదు, గాండీవము. చేతనున్న మాచిపాక్సుపెట్టె అగ్గిపెట్టెగాదు అంబులపొది. రోడ్డులో "ఏం బీడీ కావాలా? కకింబీడి కావాలా" అను అరుపులు అడ్వర్టైజ్ మెంటుకాదు. పరాకులు. జయనినాదాలు. ఇట్లు వికమాపిహారి మొనరించు యోగ్యోసులు కొందరు.

3_వ తరగతి

రిక్షా హంసతూలికా తల్పంలో ఒక వైపున కాళ్లుజాచి, వారేయొక వైపునగల ఆనుడు దిండుపై నడుమునువాల్చి చెక్కిటచేయి పెట్టి గడియారపు గొలుసును నాట్యాంగినా ఎట్టవేసుటు నృత్యము చేయు, సంతుష్టాంతరంగులై ఉంచమును తలక్రింద నిడుకొని పవళించు శ్రీ రంగనాథస్వాములు 3వ తరగతి. వీరి హృదయము పరితృప్తి చెందియున్నది. సృష్టియంతయు వీరిలీలా విశేషమే. నడిరోడ్డు వీరి అంతఃపురము. రోడ్డుపై నడుచు ప్రజలు వీరి దాసదాసీజనులు. రిక్షా తల్పము సామాన్య మానవుల అజ్ఞానదృష్టిలో నడుచుచున్నట్లు గన్పట్టినను, అది చలనములేని నాలుగు బంగారు కంబములపై నెలకొనియున్న తల్పశయ్య, శ్రీ మహావిష్ణువు సముద్రంలో ఆదిశేషువుపై పవళించినట్లు వీరురిక్షాపానుపుపై బవళింతురు. తాము తలవాల్చినది టెంకాయ నారపైగల మైనపుపట్ట కాదు: ప్రేయసి తొడ. తాము పాదములూనినది రిక్షాసీటు కాదు. మరియొక ప్రేయసి అంకము. వీరివోముని రిక్షా ప్రయాణాంతమున డబ్బులాగువరకు సాటిలేని చిరునవ్వెలయుచుండును. ఈ భూలోక దేవేంద్రులు మూడవతరగతి. తక్కిన తరగతులు అంత ప్రాముఖ్యములైనవి కానందున సంక్షిప్తముగా వర్ణింతును.

నల్లకోటు, తెల్ల తలగుడ్డలతో ప్రక్కనున్న పుస్తకముల మూటలతో కాకికముతో సీటుకు లోనై [illegible] రిక్షా మందగమనమునకు [illegible] సంభాషితమైన మనస్సులో ఈగొప్పంతా ఏమిటిపాపి [illegible] అన్నట్లు [illegible] నాలుగవ తరగతి.

ఒక సెట్టిగారు కోర్టుకు [illegible] సీటును [illegible] రిక్షావాని [illegible] ఆటూ రిక్షా ఎక్కి [illegible] 37 [illegible] రిక్షానిలిపి ఇట్లు శ్రీ రాఘవయ్యగారి "[illegible]" అనే పట్టికలోయున్నారు. నాలుగుబారలుపోగానే గుమాస్తా కనపడ్డాడు. బండినిల్పి "ముప్ప యిచ్చాడా?" రాఘవయ్య వచ్చాడా? రామయ్య వచ్చాడా అని అడిగి జవాబులు చెప్పుకొన్నాడు. మరి నాలుగుబారలు పోవుచుండగనే హెడ్ కానిస్టేబిలుగారు పాదచారులై ఎదుర్కొని [illegible] ఆటూవస్తున్నాడు. సెట్టిగారు రిక్షానిలిపి దిగి సలాంచేసి ఏదో రహస్యం మనవిచేశాడు. హెడ్ గారు తలవూపించి వెళ్లిపోయినాడు. తిరుగా సెట్టిగారు రిక్షా పానుపై ప్రయాణం సాగించారు. మరి నాలుగుబారలువెళ్లగనే ఒంటెద్దుబండిలో ఆడంగులు వస్తున్నారు వారిని చూడగనే రిక్షానాపి "అమ్మి అత్తవారింటికి పోయిందా" "పిల్లకెన్నోనెల" "అత్తకు ఎవరిదగ్గర మందుతీసుకుంటున్నారు" అను కుశల ప్రశ్నలడిగి ప్రయాణం సాగించాడు. ఈ ప్రకారం లెఖప్రకారం 37 మాగాలు నిలువుచు, ఎట్టకేలకు చిట్టచివరకు, కోర్టుచేరారు. ఇదియొక తరగతి. తనకోసమై ప్రపంచము ఏర్పడింది. తన ఇష్టప్రకారమే వినియోగించుకుంటాడు. దీంతో ఇతరులకేం ప్రసక్తి అని అంటాడు.

మరియొక మాదిరి [illegible] క్లాసు ఒకటుంది. ఒకరోజు ఒకరిక్షావాడు చద్ది గంజితాగి సరిక్షాగా ట్రంకురోడ్డులోకి వచ్చేటప్పటికి చేతిబ్యాగ్ తో సిగరెట్టును పీల్చుచు ఒక సూటువాలా కన్పించి టాక్సీ పిలిచినట్లు చేసాజ్ఞచేశాడు. నాటి తనయదృష్టానికి లోలోన సంతసించుచు రిక్షాను తెచ్చాడు వాడబ్బాదినట్లు దాంట్లోఎక్కి కూర్చొన్నాడా పెద్దమనిషి. రిక్షావాడు రిక్షాను దణ్ణంపెట్టి ఎత్తుకున్నాడు. మొదట రంగనాయకులపేట, తర్వాత పెద్దబజారు. ఆ వెనక స్టోనుహౌస్ పేట, ఆపైన నవాబుపేట, పిమ్మట మరియొక కర్బూకాశీకై ట్రంకురోడ్డు చివరకు మూలపేట చేరుకొన్నాడు. దోవలో ఒక మాట, దినమున కెంత తీసుకుంటావని ప్రశ్నించాడు. యానాది రు 2/- లన్నాడు. దాంతో యానాది ఉబ్బితబ్బిబ్బైనాడు. మూలపేటలో ఒక చిన్నసందువద్దదిగి ఇక్కడే వుండు ఒక మనిషితో మాట్లాడివస్తానన్నాడు. యానాది చెమట తుడుచుకుంటూ నిలబడ్డాడు. పెద్దమనిషి సందులోకి వెళ్లాడు. యానాది ధైర్యంచేసి కూర్చున్నాడు. నిద్రపోయినాడు, లేచినాడు. ఇటునటు చూచినాడు. "నాకేమి నమ్మకముంటాను ఇమ్ముకుంటాడు." అని తిరుగా కూర్చున్నాడు. పెద్దమనిషి తిరిగిరాలేదు. [illegible] గాలించి, విలపించి తిట్టుకుంటూ వెళ్లిపోయినాడు. పెద్దమనిషి ఆ సందులోనుంచి రెండుక సందులోనికిపోయి యింకొకరిక్షా యెక్కి అంతర్ధానమైనాడు. ఇప్పటికి మాట్లాడే స్వభావంగల ప్రతి ప్రయాణీకునితోనూ ఆ రిక్షావాడు చెప్పుకుంటూనే యుంటాడు.

ఇక ఇద్దరు రిక్షాలో కూర్చొని రోడ్డంతయు [illegible] ఒకరితో నొకరు ఏ సినిమాను గూర్చియో దిగ్గరగా భాషిస్తూ పోవుచుండగా తమ సంభాషణ వినడానికే రోడ్డులో ప్రజలున్నారని వీరి యూహ.

కొన్ని రూపాయలు, జట్కాలు అణాలు, రిక్షాలు పైసలు. ఈ పైసాలుగల మనుష్యులెక్కే రిక్షప్రవృత్తులు [illegible] చిత్రించండి.

యుద్ధపురాణం

— ※ —

(1-వ పేజీ తరువాయి)

అనుభవశాలురును గల [illegible] నిర్మించుచుంటిరి.

*

రష్యారంగం

రష్యారంగమున తిరుగా జర్మను విజృంభణము చెలరేగుచున్నట్లు వార్తలు. [illegible] జర్మనులును, రుమేనియనులు ముఖ్యపట్టణము కీవ్ చేరిరట. కీవ్ నగరాన్ని 4 రోజులక్రితము స్వాధీనము చేసుకొంటిమని జర్మనుల ప్రకటన. మాస్కోకు సమీపమున నుండు స్మోలెన్స్కీ లో 17 దిన జర్మనుల వశమైనదట. బాల్టిక్ సముద్రమున నుండిన [illegible] జర్మనుల [illegible] బాల్టిక్ లో చేరినవి. ఫిన్ సేనలును జర్మను సేనలును లెనిన్‌గ్రాడు పరిసరములలో తీవ్రముగ పోరాడుచున్నవి. టాలిన్, నోవోగ్రాడ్ పట్నములు జర్మనుల వశమైనవి.

ఇందూరు బోర్డుకు యిద్దరు ప్రెసిడెంట్లా?

శ్రీ మదరాసు లోకల్ బోర్డు ఇన్స్పెక్టరుగారు ప్రెసిడెంటుగా వుండిన నారపరెడ్డి రామసుబ్బారెడ్డిగారిని ప్రెసిడెంటు పదవినుండి తీసివేయుచు క్రొత్త ప్రెసిడెంటును ఎలక్షను జరుపవలసినటులుగా వైస్ ప్రెసిడెంటు గారికి అధికారము యిచ్చినారు. సదరు ఉత్తరువుప్రకారం 14-7-41 తేదిని క్రొత్త ప్రెసిడెంటు ఎన్నికజరిపి [illegible] సోమయ్యను ఎక్కువమంది ఎన్నుకొన్నారు. ఆరోజుమరికొంత సేపటికి అసిస్టెంటు పంచాయితీ ఆఫీసరువారు గ్రామమునకువచ్చి మరో ఎలక్షను పెట్టి గడ్డం రామిరెడ్డిగారిని ప్రెసిడెంటును చేసినట్లుగా తెలిసినది. ఈ బోర్డుకు సదరు తేదినుండి యిద్దరు ప్రెసిడెంట్లయినందువల్ల నాకు టపాలు యివ్వవలసినదని, నాకు టపాలుయివ్వవలసినదని పోస్టుమాస్టరుకు వ్రాసుకున్నారు. ఉభయులకు టపాలివ్వకుండా పోస్టుమాస్టరు డిపార్టుమెంటువారిద్వారా పంచాయితీ ఆఫీసరువారిని అడిగినట్లు తెలుస్తూంది. యీ విషయమై లోకల్ బోర్డు యిన్స్పెక్టరువారికి పంచాయితీ ఆఫీసరువారు తెలిపినట్లు తెలుస్తున్నది.

— విలేఖరి.



Printer Publisher and Editor: N. V. RAMANAIDU, Zamin Ryot Power Press, 168 Danduvari St, Nellore.